

## సేవగ్రామ్ ఆశ్రమంలో ఎమ్మెల్యే శ్రమదానం


# ప్రభాత సమాచారం

https: epaper. prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 18 జూలై 2025 | ■ 12 పేజీలు




# వెడ్మ ఫౌండేషన్‌పై అసత్యపు ప్రచారం

- నింధలు వేసే వారు తమ పద్ధతి మార్చుకోవాలి..
- మైక్రో ఫైనాన్స్‌కు వెడ్మ ఫౌండేషన్‌కు సంబంధం లేదు
- రాజకీయ లబ్ధి కోసమే కొంత మంది సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు..
- అనవసర నింధనలు మోపితే సహించేది లేదు
- వెడ్మ ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే ఖానాపూర్ స్థానికంగా లేనందున ఈ అంశం పై ఈ నెల 20న వివరణ ఇవ్వనున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్..
- వెడ్మ ఫౌండేషన్ డైరెక్టర్ మెస్రం నగేష్

■ ప్రభాత సమాచారం, ఉట్నూర్

10

డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యహారంలో అనవసరంగా కొందరు పని గట్టుకొని వెడ్మ ఫౌండేషన్‌ను బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని వెడ్మ ఫౌండేషన్ డైరెక్టర్ మేస్రం నగేష్ అన్నారు. మైక్రోఫైనాన్స్ చైర్మన్ కృష్ణకు, వెడ్మ ఫౌండేషన్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. అనవసరంగా వెడ్మ ఫౌండేషన్ పేరును అప్రతిష్ట పాలు చేసేందుకు సోషల్ మీడియాలో ప్రచారం చేసే వారు క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మైక్రోఫైనాన్స్ చైర్మన్ కృష్ణతో మిత్రుత్వం ఉన్న మాత్రాన ఆయన చేసే చట్ట వ్యతిరేక పనులకు ఎలాంటి మద్దతు ఉండదన్నారు. తప్పు చేసిన వారికి శిక్ష తప్పదన్నారు. మైక్రోఫైనాన్స్ చైర్మన్ కృష్ణను నాలుగు నెలల క్రితమే ఎమ్మెల్యే పక్కన పెట్టారని ఆయనను క్యాంప్ ఆఫీస్ వద్దకు రావద్దని హెచ్చరించారన్నారు. అయనకు ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధాలు లేవన్నారు.డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభోస్స వానికి బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు వెళ్లి కారక్రమాలో పాల్గొన్నరూ కానీ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆ కార్యక్రమానికి వెళ్లలేదన్నారు. కృష్ణ వ్యవహార శైలిలో వచ్చిన మార్పును గమనించి అతన్ని పక్కనపెట్టారన్నారు.




### ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో పాల్గొన్న

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్

- సంసద్ టీవీ ఇంటర్వ్యూలో నార్నూర్ బ్లాక్ అభివృద్ధిని వివరించిన ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ప్రధాన మంత్రి ప్రజా పరిపాలనలో అత్యుత్తమ అవార్డు 2024 - ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం (ఏబీపీ) కేటగిరీలో ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లో ఈనెల 17,18 తేదీలలో జరుగుతున్న ప్రధాన మంత్రి అవార్డుల ద్వారా గుర్తింపు పొందిన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం (సెషన్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కేటగిరీలో అవార్డులు పొందిన ఇతర జిల్లాల కలెక్టర్‌లు, అధికారులు పాల్గొని, తమ ఉత్తమ చర్యలను, విజయ రహస్యాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నార్నూర్ బ్లాక్ అభివృద్ధి ప్రయాణాన్ని కలెక్టర్ రాజర్షి షా వివరించారు. నార్నూర్ బ్లాక్ అభివృద్ధిలో ఉపయోగించిన పాఠాలను, అనుభవాలను ఇతర జిల్లాల అధికారులతో ఆయన పంచుకున్నారు. 12లో



10

### సరిహద్దు గ్రామాలను

## తెలంగాణలో కొనసాగించాలి

- సరిహద్దు గ్రామాలు తెలంగాణవే.. ■ ఆ గ్రామాలు మావే అంటూ మహారాష్ట్ర సీఎం వ్యాఖ్య
- మేము తెలంగాణలోనే ఉంటామంటున్న ప్రజలు ■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం

తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలను తెలంగాణలోనే కొనసాగించాలని ఆయా గ్రామాల ప్రజలు గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కెరమెరి మండలంలోని అంతాపూర్, ఇంద్రానగర్, పద్మావతి, నారాయణగూడ, పరందోళి (మహారాజ్‌గూడ) గ్రామాల్లో 50 సంవత్సరా లుగా నివసిస్తున్నామని చెప్పారు. తమ గ్రామాల సరిహద్దు సమస్య వివాదం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందన్నారు. తాము తెలంగాణ రాష్ట్రం నుంచి అటవీ హక్కు పత్రాలు, రేషన్ కార్డులు, ఓటరు కార్డులు, కులధ్రువీకరణ పత్రాలు పొంది ఉన్నామని వారు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఆర్‌సీ జిల్లా అధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### తుడుం దెబ్బ ఆధ్వర్యంలో

5లో

## ఐటీడీఏ ముట్టడి

- ఐటీడీఏ పీవోను బదిలీ చేయాలంటూ ఆదివాసీల ధర్నా
- సమస్యలు చెప్పుకోడానికి వస్తే పట్టించుకోవడం లేదని ఆవేదన
- సీఆర్టీల భర్తీ నోటిఫికేషన్ ఇవ్వాలని ఆందోళన..



## ఆపద్బాంధవులు పోలీసులు



వివరాలు 11లో

### సమన్వయంతో పని చేస్తేనే

## సమస్యలకు పరిష్కారం

- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

జిల్లా అభివృద్ధిలో కీలక అంశాలపై శాఖల మధ్య సమన్వయం అవసరమని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, నకిలీ విత్తనాల అమ్మకాలు, స్కానింగ్ కేంద్రాల తనిఖీలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

4





# వన మహోత్సవం లక్ష్యాలను సాధించాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)**

భావి తరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం- 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తిగా సాధించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంతో పాటు అర్కెపెల్లి గ్రామంలోని మండల పరిషత్ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్ లతో కలిసి 2వేల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించడం బాధ్యతగా తీసుకోవాలని, జిల్లాకు కేటాయించిన వన మహోత్సవ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల ఆవరణలలో, ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని తెలిపారు. పాఠశాలలోని తరగతి గదులు, వంట శాల, పరిసరాలను పరిశీలించి విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, నాణ్యమైన విద్యాబోధన అందించాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం పెంపొందించడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మూత్రశాలల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం మెనూ, విద్యాబోధన అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల, వసతిగృహాలను సందర్శించి భోజనశాల, 8వ తరగతి గదులను సందర్శించి మరమ్మత్తులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, బడి బయట ఉన్న పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి పిల్లలు తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీగోడ, వంటశాల ఇతర అన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు.

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ - ఉపాధి కార్యక్రమం

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)**

జిల్లాలోని నిరుద్యోగ యువతకు మైనార్టీ సంక్షేమశాఖ - తెలంగాణ మైనార్టీస్ స్టడీ సర్కిల్-హైదరాబాద్ ద్వారా ఉచిత శిక్షణ- ఉపాధి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ రంగాలలో శిక్షణ - ఉపాధి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన నిరుద్యోగ మైనార్టీ (ముస్లిం, క్రైస్తవ, సిక్కు, జైన్, పార్సీ, బౌద్ధ) యువత ఈ నెల 18వ తేదీ నుండి ఆగస్టు 18వ తేదీ వరకు అవసరమైన డాక్యుమెంట్లతో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం / హైదరాబాద్లోని టి.జి.ఎం.ఎస్.సి. కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి పూర్తి కాలం గ్రాడ్యుయేషన్ / పోస్ట్ గ్రాడ్యుయేషన్ (డిస్టెన్స్ విద్య అంగీకరించబడదు) చేసి ఉండాలని, గ్రాడ్యుయేషన్లో కనీసం 50 శాతం మార్కులు కలిగి ఉండాలని, 26 సం?ల లోపు వయస్సు, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని తెలిపారు. అభ్యర్థులు గూగుల్ ఫామ్ https://forms.gle/oAa8 kToUSz3Xv D vcAలో/ జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చని, వివరాలకు 040-23236112, ఈ-మెయిల్ directormsccctelangana @gmail.comలో కార్యాలయ పని వేళలు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు సంప్రదించవచ్చని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



# ఇచ్చోడలో వరుస చోరీలు

**ఇచ్చోడ, జూలై 17 (ప్రభాత సమాచారం)**

ఇచ్చోడలో దారుణ ఘటన చోటుచేసుకుంది. భర్త చనిపోవడంతో అంత్యక్రియలకు భార్య తన పిల్లలతో స్వగ్రామం వెళ్లింది. అదే అదునుగా చూసిన దుండగులు తాళం వేసి ఉన్న ఇంట్లో చొరబడి రూ. 2 లక్షల సొత్తు దోచుకున్నారు. ఆరోగ్య శాఖలో సూపర్ వైజర్గా పనిచేస్తున్న దేవిదాస్ మంగళవారం ఇచ్చోడలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు అంత్యక్రియల కోసం వారి స్వగ్రామం సోనాల మండలం ఘనపూర్ కు తీసుకువెళ్లారు. కాగా ఇచ్చోడ లో ఉన్న ఇల్లుకు తాళం వేసి ఉండటంతో దొంగలు ఆ ఇంటికి కన్నం వేశారు. బుధవారం రాత్రి తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న తులం బంగారం, 20 తులాల వెండి, రూ.10 వేల నగదు, బట్టలు దోచుకు వెళ్లారు. అసలే బాధలో ఉన్న మృతుడి భార్యకు, కుటుంబ సభ్యులకు దొంగలు చేసిన నిర్వాకం మరింత బాధను నింపింది. ఇదిలా ఉండగా విద్యానగర్ కాలనీకి చెందిన ఏఎస్ఐ రమేష్ ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి దొంగతనానికి పాల్పడ్డారు. అదే కాలనీలో మరో ఇంటి బయట ఉన్న మోటార్ బైకును దొంగలు ఎత్తుకెళ్లారు. అలాగే మార్కెట్ ఏరియాలో మిరాకిల్ బ్యూటీ పార్లర్ లో కూడా దొంగలు తాళాలు పగల కొట్టి దొంగతనానికి ప్రయత్నించారు. మండల కేంద్రంలో వరస సంఘటనలు చేసుకోవడంతో మండల కేంద్రంలోని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. దొంగతనాలు జరిగిన ప్రదేశాలలో పోలీసులు క్లూస్ టీమ్స్ ద్వారా నమూనాలను సేకరించారు. మండల కేంద్రంలోని ప్రజలు ఎక్కడికైనా బయట ప్రదేశాలకు వెళ్ళినట్లయితే పోలీసులకు సమాచారాన్ని అందజేయాలని సూచించారు.



# ప్రైవేట్ ఆస్పత్రిలో శిశువు మృతి

**ఆదిలాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ పట్టణంలోని తాంసీ బస్టాండ్ సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో సొనాల మండలానికి చెందిన ఓ గర్భిణీ మూడు రోజుల క్రితం చేరింది. నార్మల్ డెలివరీ చేస్తామని చెప్పి ప్రసవం చేసే క్రమంలో శిశువు మృతి చెందినట్లు తెలిసింది. కాగా దీనిపై కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రి వైద్యులతో వాగ్వాదానికి దిగారు. ఈ ఘటన బయటకు రాకుండా ఆస్పత్రి యాజమాన్యం కుటుంబీకులను ఒప్పించి కప్పి పుచ్చినట్లు సమాచారం. ఈ విషయమై డీఎంహెచ్ఓను వివరణ కోరగా.. ఈ ఘటనపై ఎవరు ఫిర్యాదు చేయలేదని, సమాచారం అందలేదని తెలిపారు.

# వేతనాలు అందించాలని వినతి

**ముథోల్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న ఉపాధి సిబ్బందికి వేతనాలు రాకపోవడంతో తమ సమస్యలను పరిష్కరించాలని గురువారం ఎంపిడిఓ శివ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఉపాధి హామీ పథకం టిఎ లు,కంప్యూటర్ ఆపరేటర్లు, పిల్డ్ అసిస్టెంట్లకు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికే చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్న మాకు సకాలంలో వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నామని వారు వాపోయారు. ఉపాధి పని జరిగే ప్రదేశాల్లో అక్రమాలకు తావివ్వకుండా పారదర్శకంగా పనులు నిర్వహించేందుకు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ,కూలీలతో సమానంగా పనులు పర్యవేక్షిస్తున్న సకాలంలో వేతనాలు అందడం లేదని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. నెల నెల వేతనాలు అందక. పస్తులుండాల్సిన దుస్థితి నెలకున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ శిరీషారెడ్డి, టిఎ లు భాస్కర్ రెడ్డి, యోగేష్, దేవిదాస్, శ్రీలక్ష్మి, పీల్డ్ అసిస్టెంట్ లు, కంప్యూటర్ ఆపరేటర్ లు పాల్గొన్నారు.



# టాస్క్ ద్వారా శిక్షణ

**మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)**

టాస్క్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు వివిధ ప్రాధాన్యత రంగాలలో నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని టాస్క్ కేంద్రాన్ని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ జి.సాయికుమార్ లతో కలిసి ప్రపంచ యూత్ స్కిల్ డే పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ టాస్క్ కేంద్రం ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఉచితంగా అందించి వివిధ ఉపాధి, ఉద్యోగాలలో రాణించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీన ప్రపంచ యూత్ స్కిల్ డే సందర్భంగా చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన మేఘన-చిత్రలేఖనం, అంజలియాదవ్-వ్యాసరచనలకు బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు. టాస్క్ ద్వారా అందిస్తున్న ఉచిత నైపుణ్య శిక్షణను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




## ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం
# పెంచేందుకు చర్యలు తీసుకోవాలి

**సంబంధిత శాఖల అధికారులతో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్షా సమావేశం**

నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)

జిల్లాలో ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఆయిల్ పామ్ పంటల సాగుపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ పథకం లో భాగంగా జిల్లాకి 4500 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగుకి నీటి వసతి ఉన్న రైతులను గుర్తించి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించాలన్నారు. చిన్న, సన్నకారు రైతులను ఉపాధిహామీలో అర్హులైన రైతులను గుర్తించి పామ్ ఆయిల్ పంటపై అవగాహనా కల్పించాలని సూచించారు. భారతదేశ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని, తదనుగుణంగా రైతులు అధునాతన పంటలను సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆయిల్ పామ్ పంటల సాగు రైతులకు ఎంతో లాభసాటిగా ఉంటుందన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం ఆర్థిక ప్రోత్సాహకం తో పాటు అవసరమైన సాంకేతిక సహకారాన్ని కూడా అందిస్తుంది అన్నారు. ఆయిల్ పామ్ పంటకు అనుబంధంగా ఇతర పంటలను కూడా పండించవచ్చునని అన్నారు. ఇతర పంటలతో పోల్చితే ఆయిల్ పామ్ సాగు తక్కువ పెట్టుబడి, తక్కువ ఎరువులు, తక్కువ కూలీలు అవసరమవ్వడమే కాకుండా, చీడపీడల ముప్పు కూడా తక్కువగా ఉండి, లాభాలు కూడా అధికంగానే ఉంటాయన్నారు. పంట ప్రారంభం నుంచి మూడు సంవత్సరాల పంట నిర్వహణకు అవసరమయ్యే అన్ని అంశాలలో ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. అధికారులంతా మండలాల వారీగా రైతు వేదికలలో రైతు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి, ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల కలిగే లాభాలను వివరించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేందుకు గుంతలను తవ్వించే కార్యక్రమం చేపట్టాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఆయిల్ పామ్ పంటల విస్తీర్ణం పెంచేందుకు సహకారం అందివ్వాలని తెలిపారు. అనం తరం అధికారులతో కలిసి కలెక్టర్ ఉద్యాన దర్శిని పుస్తకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఇన్‌చార్జి డిఆర్డివో శ్రీనివాస్, వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, ప్రియునిక్ కంపెనీ డీజీఎం, క్షేత్రస్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు.





## 21న ఉమ్మడి ఆదిలాబాద్
# జిల్లా బంద్‌కు పిలుపు

ఆదిలాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 49ని రద్దు చేయాలని కోరుతూ.. ఆదివాసి ప్రజాస్వామ్య సంఘాలు తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జూలై 21వ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బంద్‌కు పిలుపు నివ్వడం జరిగింది. ఈ బంద్ కు సహకరించాలని తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి వెట్టి మనోజ్ తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే జీవో 49 ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి సమస్య తీవ్రతను తెలియజేయడానికి ఈ బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసి ప్రజాలు, గ్రామ పటేల్స్, రాయిసెంటర్ సార్మేడీలు, ఆదివాసి కుల సంఘాలు, ఉమ్మడి జిల్లా ప్రజలు, వ్యాపార, వాణిజ్య సంస్థల యజమానులు, చిరువ్యాపారులు విద్యాసంస్థలు, విద్యార్థులు యువజన సంఘ నాయకులు, బంద్‌కు సహకరించి జయప్రదం చేయాలని అన్నారు. సమావేశంలోడివిజన్ ఉపాధ్యక్షులు ఆత్రం గణపతి, నాయకులు వేద్మ ముకుంద్ రావు, పుస్నక నాగోరావ్, గేడం ఆనంద్ రావు, ధృవా జుగదిరావు, ఆత్రం మచందర్ ఉన్నారు.

# డిగ్రీ కళాశాలలో ఖాళీపోస్టులను భర్తీ చేయండి

**రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకృష్ణారెడ్డికి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే రామారావు పటేల్**



ముధోల్, జూలై 17 (ప్రభాత సమాచారం)

ముధోల్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టీచింగ్, నాన్ టీచింగ్ ,పోస్టులను భర్తీ చేయాలని ఎమ్మెల్యే రామారావ్ పటేల్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ వి.బాలకృష్ణా రెడ్డిని కోరారు. ముధోల్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి ఆయన చైర్మన్ కు హైదరాబాద్ లో గురువారం వినతి పత్రాన్ని అందించారు. కళాశాలలో ప్రారంభమైన సందర్భంగా విద్యార్థుల సంఖ్య పెరిగిందని, దానికి అనుగుణంగా లెక్చరర్, నాన్ టీచింగ్ ఉద్యోగాలను నియమించాలని ఎమ్మెల్యే కోరారు. దీనికి చైర్మన్ సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే ఒక్క ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే వెంట గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పెద్దోల్ల విఠల్, మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షులు రోళ్ల రమేష్, మాజీ సర్పంచ్ అనిల్, నాయకులు ధర్మ పురి సుదర్శన్, తాటివార్ రమేష్, సాంబ్లీ రమేష్, పండిత్ రావ్ , మోహన్ యాదవ్, జీవన్, దశరథ్ , నగేష్,తదితరులున్నారు.

# మంచిర్యాల అదనపు కలెక్టర్‌గా చంద్రయ్య బాధ్యతల స్వీకరణ

మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)



జిల్లా అదనపు కలెక్టర్‌గా పి.చంద్రయ్య గురువారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకరణ అనంతరం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. పి.చంద్రయ్య గతంలో వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా పని చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ను జిల్లా పౌరసంబంధాల అధికారి యం. కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.



## ఆరోగ్యశ్రీ పథకంతో
# అనాథ పిల్లలకు రక్షణ

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)

అనాథ పిల్లల రక్షణ, ఆరోగ్య సంరక్షణ కొరకు ఆరోగ్య పథకం వర్తింపజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ జిల్లా మహిళ, శిశ, వయోవృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్ జెండర్ల సంక్షేమ శాఖ అధికారి రౌఖాన్, బాలల సంరక్షణ సమితి అధికారి ఆనంద్‌లతో కలిసి అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని బాలల పరిరక్షణ సమితి పరిధిలోని బాలల సంరక్షణ కేంద్రాలలో ఆశ్రయం పొందుతూ సంరక్షణ, రక్షణ అవసరం ఉన్న అనాథ పిల్లలందరికీ ఆరోగ్య సేవలు ఉచితంగా అందాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం జరిగిందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సిఈ.ఓ., వైద్యశాఖ సహకారంతో జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా సంక్షేమశాఖ సమన్వయంతో జిల్లాలోని 6 సంరక్షణ కేంద్రాలలో ఆశ్రయం పొందుతున్న 85 మంది అనాథ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులను అందించామని తెలిపారు. ఈ కార్డు ద్వారా బాలలు రాష్ట్రంలో ఎక్కడైనా 10 లక్షల రూపాయల వంకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆరోగ్యశ్రీ సమన్వయకర్త రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.



## బాలశక్తి కార్యక్రమంలో భాగంగా
# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)

బాలశక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం సోన్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యత కిందికి వస్తాయన్నారు. బ్యాంకుల్లో ఉపయోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు. చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సిబిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి గోవింద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.





# సమన్వయంతో పని చేస్తేనే సమస్యలకు పరిష్కారం

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
జిల్లా అభివృద్ధిలో కీలక అంశాలపై శాఖల మధ్య సమన్వయం అవసరమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాదకద్రవ్యాల నిర్మూలన, బాల్యవివాహాల నివారణ, నకిలీ విత్తనాల అమ్మకాలు, స్కానింగ్ కేంద్రాల తనిఖీలు, రోడ్డు భద్రత తదితర అంశాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, విత్తన దుకాణాల్లో నిరంతరం తనిఖీలు జరపాలని, రైతులకు నష్టం జరగకుండా తక్షణ స్పందనతో వ్యవహరించాలని సూచించారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా ఇప్పటివరకు 32 బాల కార్మికులు గుర్తించగా, 19 కేసులు నమోదయ్యాయని చెప్పారు. చిన్నారులను ప్రభుత్వ వసతిగృహాల్లో చేర్చాలని, యజమానులపై కేసులు నమోదు చేసి వ్యాపార లైసెన్సులు రద్దు చేయాలన్నారు. బాల్యవివాహాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ఏడాది 12 బాల్యవివాహాలు అడ్డుకున్నామని తెలిపారు. పాఠశాలల్లోని 72,876 విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్యవివాహాలపై అవగాహన కల్పించామని చెప్పారు. పీసీ-పీఎన్‌డీటీ చట్టం ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే కేంద్రాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్‌ఎంపీల చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని నిబంధనలకు విరుద్ధంగా చికిత్సలు చేసేవారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ చట్టం అమలులో ఇప్పటివరకు 51 కేసులు నమోదవగా, 39 కేసులకు పరిహారం చెల్లించామని, 12 కేసులు వివిధ దశల్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత నిర్మల్ జిల్లా లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటివరకు 73 కేసులు నమోదు కాగా, 145 మంది అరెస్టయ్యారని, 525 కేజీల 305 గ్రాముల గంజా సీజ్ చేశామని వెల్లడించారు. స్కూల్, కాలేజీల సమీపంలోని 400 మీటర్ల పరిధిలో గుట్కా, సిగరెట్లు విక్రయించడాన్ని నిషేధించనున్నట్లు తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్ట చర్యలు చేపట్టాలని, రోడ్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సంబంధిత శాఖలను కలెక్టర్ ఆదేశించారు. ప్రమాదాలు జరగకుండా నిరోధించేందుకు ఎన్‌ఎచ్‌ఏఐ, ఆర్‌అండ్‌బి శాఖల ద్వారా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా కడ్తాల్, సోన్ గ్రామస్తులు, ఇతర గ్రామాల పరిధిలోని నేషనల్ హైవే రూట్లపై ప్రమాదాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే వేగ నియంత్రణ సూచికలు, హెచ్చరిక బోర్డులు, స్లో డౌన్ జోన్‌లను ఏర్పాటు చేయాలని, ప్రమాదకర ప్రాంతాలలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలు కూడా రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో బిక్షాటన నిర్మూలన, ట్రాఫిక్ సమస్యలపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బాల్యవివాహాల నియంత్రణలో సంక్షేమ, పోలీసు శాఖల మధ్య సమన్వయం కొనసాగుతుందన్నారు. చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నియంత్రణకు తనిఖీలను తీవ్రతరం చేశామని, ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డీఎల్‌ఎస్‌ఏ కార్యదర్శి రాధిక, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అడిషనల్ ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





### అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన

# వసతులు కల్పించాలి

**నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
అంగన్వాడీ కేంద్రాల్లో మెరుగైన వసతులు, ప్రాథమిక సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రతి అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు అనుకూలమైన, శుభ్రమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించేలా చర్యలు తీసుకోవాలని, పిల్లలు ఆనందంగా ఉండేలా కేంద్రాల్లో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, ఆట బొమ్మలు ఉండేలా చూడాలని సూచించారు. సరైన లైటింగ్, నాణ్యమైన, రుచికరమైన ఆహారం, శుభ్రత, పచ్చదనం వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకోవాలన్నారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీడీపీఓలు నాగమణి, నాగలక్ష్మి, సరిత, అంగన్వాడీల పర్యవేక్షకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నాగ్‌పూర్ ఉర్సు కోసం

# నిర్మల్ నుండి ప్రత్యేక బస్సులు

**నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
నాగ్‌పూర్‌లో జరిగే హజరత్ తాజ్ ఓద్దీన్ బాబా ఉర్సే షరీఫ్ కోసం నిర్మల్ నుండి ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు ఆర్టీసీ డీఎం కె. పండారి గురువారం తెలిపారు. 30%-%35 మంది సమీకరించిన వెంటనే సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వివరాలకు 9959226003, 8328021517, 7382842582 సంప్రదించాలన్నారు.

# జల్సాలకు అలవాటు పడి చోరీలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్







- ద్విచక్ర వాహనాలను దొంగలించిన, దొంగలించిన ద్విచక్ర వాహనాలను కొనుగోలు చేసిన నేరమే.
- 8 మందిపై జైనథ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు
- ఏడుగురి అరెస్ట్, నలుగురి రిమాండ్
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
జల్సాలకు అలవాటు పడి ముఠాగా ఏర్పడి మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ఐదుగురు సభ్యులుగా గల అంతరాష్ట్ర దొంగల ముఠాను ఆదిలాబాద్ పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బేల మండల కేంద్రానికి చెందిన మోటర్ మెకానికల్ సుమిత్, మరో మైనర్, షకీల్‌తో పాటు మహారాష్ట్రకు చెందిన దాని కృష్ణతో ముఠాను ఏర్పాటు చేశారు. ముఠా సభ్యులు ఆదిలాబాద్ జిల్లాతో పాటు మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాల్లో 12 మోటార్ సైకిళ్లను దొంగతనం చేశారని వివరించారు. ఈనెల 17న జైనథ్ లక్ష్మి నారాయణ ఆలయం ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని దొంగలించారంటూ రమేష్ అనే వ్యక్తి జైనథ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. జైనథ్ మండలం దీపాయిగూడ ప్రాంతంలో రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆపకుండా పారిపోయారు. వీరిని వెంబడించి పట్టుకుని విచారించగా మోటార్ బైకుల దొంగతనం బయటపడింది. దొంగతనం వాహనాలను కొనుగోలు చేసిన స్క్రాప్ వ్యాపారులు షేక్ ఇబ్రహీం, అబ్రార్ ఖాన్ తో పాటు మెకానిక్ సాయిలుపై కూడా కేసు నమోదు చేశామని ఎస్పీ వెల్లడించారు. ముఠా సభ్యుల నుంచి పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# రైతులను పట్టించుకోని జిల్లా మంత్రి వివేక్

### మంత్రి వివేక్ తన పదవికి రాజీనామా చేయాలి
### బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్

**చెన్నూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో రైతులు ఎరువుల కోసం ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి రాజా రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కోటపల్లి మండల కేంద్రంలో ఎరువుల కొరతను నిరసిస్తూ రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు రహదారిపై ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ... రైతుల పట్ల ఏ మాత్రం చిత్త శుద్ధి ఉన్నా నియోజక వర్గ కేంద్రానికి వచ్చి రైతులకు సరిపడా యూరియా అందేలా చూడాలని డిమాండ్ చేశారు.



దళితుల కోటలో మంత్రి పదవి వచ్చిన సంగతి మర్చిపోవద్దని, దళిత, గిరిజనులకు ఏమైనా ఇబ్బంది ఉంటే వెంటనే వారికి న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

### ట్రాక్టర్ అదుపు తప్పి

# డ్రైవర్ దుర్మరణం

**ముథోల్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని రాంటెక్ గ్రామ శివారులో అదుపుతప్పి ట్రాక్టర్ డ్రైవర్ మృతి చెందినట్లు ఎస్సై బిట్ల పెర్సిస్ తెలిపారు. ఆమె తెలిపిన వివరాల ప్రకారం రాంటెక్ గ్రామానికి చెందిన సాయినాథ్(31) టీఎస్ 18జే 0996 ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసేవాడు. దీంతో అతివేగం, జాగ్రత్తగా ట్రాక్టర్‌ను నడిపి రాంటెక్ గ్రామ శివారులో బోల్తా పడింది. డ్రైవర్ ట్రాక్టర్ టైర్ కింద పడడంతో గమనించిన స్థానికులు బైంస ఏరియా ఆసు పత్రికి తరలించారు. మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృ భార్య సుస్మిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.



## బోనాల సంబరాలు

**మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో గురువారం బోనాల పండుగ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ అనూష బోనాల పండుగ ప్రాధాన్యతను తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఎన్ఎస్ఎస్-1, ఎన్ఎస్ఎస్-2 కో ఆర్డినేటర్స్ డాక్టర్ ఎం జ్యోతి, కె రజిత ఆధ్వర్యంలో నిర్వహించారు.

## పట్టుదలతో చదువుకోవాలి



**కెరమెరి, జూలై 17 (ప్రభాత సమాచారం)**
ఆదివాసి గిరిజన విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థితికి ఎదగాలని ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తా సూచించారు. కెరమెరి మండలంలోని నిషాని గ్రామానికి చెందిన విద్యార్థి ఆత్రం వంశీ క్రిష్ణ కు గురువారం పీవో ల్యాప్ ట్యాప్ ను అందజేశారు. పిఓ కుష్బూ గుప్త మాట్లాడుతూ కష్ట పడి పట్టుదలతో చదివితే భవిష్యత్తులో అపజయాలు ఉండవని తెలిపారు.

### జంతు శాస్త్రంలో బాబన్న

## ఎలుగుదరేకు డాక్టరేట్

**ముథోల్, జూలై 17 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లా ముథోల్ మండలం వడ్తల గ్రామానికి చెందిన పావన్న పటేల్, కళావతిల మూడవ కుమారు డు బాబన్న ఎలుగుదరే కు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం జంతు శాస్త్రం లో డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయన పరిశోధనంత ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి(ప్రస్తుత కె. యు.ఉపకులపతి) పర్యవేక్షణ లో జరిగింది. పరిశోధన అంశం"న్యూరో ప్రొటెక్టివ్ ఎఫెక్ట్స్ ఆఫ్ పిథెసెలోబియం డల్స్ సీడ్ ఎక్స్ట్రాక్ట్ ఆన్ సోడియం ఫ్లోరైడ్ ఇండియూస్డ్ న్యూరో డిజెనరేషన్ ఇన్ విస్టార్ రాట్స్ "ఆయన పరిశోధన పత్రాలు జాతీయ అంతర్జాతీయ పత్రికలలో ప్రచురించబడ్డాయి. ఆయ నకు డాక్టరేట్ రావడం పట్ల ప్రొఫెసర్స్,తోటి పరిశోధక విద్యార్థులు, కుటుంబ సభ్యులు, హర్షం వ్యక్తం చేశారు.

### అనారోగ్యంతో మండల

## విద్యాధికారి ఆకస్మిక మృతి

**నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)**



నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల విద్యాధికారిగా పని చేస్తున్న మధుసూదన్ అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆ యన చికిత్స నిమిత్తం హైదరాబాద్ వెళుతుండగా మా ర్గ మధ్యలోనే మృతి చెందినట్లు వారు తెలిపారు. మం డలంలోని చించోలి(బి), చించోలి(యం), తదితర పాఠ శాలలో ప్రధానోపాధ్యాయులుగా ఆయన సేవలందించారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ




**బజార్‌హత్నూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని జాతర్ల గ్రామంలోని స్పోర్ట్స్ స్కూల్, మాడగూడ గ్రామంలోని గిరిజన ఆశ్రమ హై స్కూల్ లోని విద్యార్థులకు గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు పోరెడ్డి శ్రీనివాస్ ట్యాబ్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ గోడం నగేష్, ఓఎన్జీసీ సంస్థ సహకారంతో విద్యార్థులకు ట్యాబ్ లను అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు స్కూళ్లకు ధీటుగా గవర్నమెంట్ స్కూళ్లలోని విద్యార్థులకు సాంకేతిక విద్యను అందించాలనే లక్ష్యంతో ట్యాబ్ లను అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నానం రమణ, కేవల్ సింగ్, ఈశ్వర్, నాగోరావు, టీచర్లు, స్టూడెంట్లు, పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లి,బిడ్డ క్షేమం

**కోటపల్లి, జూలై 17 (ప్రభాత సమాచారం)**
కోటపల్లి మండలం పంగిడిసోమారం గ్రామానికి చెందిన రెడ్డి లవలోక అనే గర్భిణి 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. గురువారం ఉదయం లవలోకకు పురిటినొప్పులు రాగా 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న 108 కోటపల్లి సిబ్బంది ఈఎంటీ షహబాస్ గర్భిణిని కోటపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తుండగా పురిటినొప్పులు తీవ్రమయ్యాయి. వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికా రులకు సమాచారం అందించి వారి సూచనల మేరకు ప్రసవం జరిపించగా ఆడబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి, బిడ్డ ఇద్దరు క్షేమంగా ఉండగా మెరుగైన వైద్య సేవల కోసం కోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అత్యవసర సమయంలో అప్రమత్తంగా వ్యవహరించిన 108 సిబ్బంది ఈఎంటీ షహబాష్, పైలట్ ఫరీద్‌ను 108 మంచిర్యాల జిల్లా అధికారి సంపత్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ సాల్మాట్ అభినందించారు.



## ఐటీడీఏ పీవోపై ఆదివాసీల నిరసన.. రోడ్డుపై బైఠాయింపు



**ఉట్నూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి జిల్లాలోని గిరిజనుల సమస్యలను వినకుండా అవమానిస్తున్న ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కుష్బూ గుప్తాపై చర్యలు తీసుకోవాలని ఆదివాసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. గురువారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి క్యాంపు కార్యాలయంలో ఆదివాసీ సంఘాల నాయకులు వివిధ సమస్యలపై పీవో తో చర్చించడానికి రాగా వీడియోలు తీయించడం శోచనీయమని అన్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే సమావేశంలో ఉంటే ఉండాలి లేకపోతే వెళ్లిపోవచ్చుని అనడంతో సమావేశాన్ని బైకాట్ చేసి రోడ్డుపై బైఠాయించామని తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడం గణేష్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పురక బాపురావు లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మడవి ప్రసాద్, ఎస్సై ప్రవీణ్ అక్కడికి చేరుకుని రోడ్డుపై బైఠాయించిన ఆదివాసి నాయకులను తొలగించారు. ఈ సందర్భంగా గిరిజన ఉద్యోగ సంఘాల నాయకులు దేవేందర్, మెస్రం శేఖర్ మాట్లాడుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి గిరిజనుల సమస్యలు వినే ఓపిక లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. పీవో వైఖరిపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో తుడుం దెబ్బ, ఆదివాసి విద్యార్థి, ఉద్యోగుల సంఘంనాయకులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై ఆత్మహత్య

**ఖానాపూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
మద్యానికి బానిసై ఉరేసుకుని ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపిన వివరాల మేరకు జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం వీవీరావుపేటకు చెందిన మండ్ల శ్రీనివాస్ గల్ఫ్ నుంచి వచ్చి కొన్నేళ్లుగా ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్‌లో నివాసం ఉంటున్నాడు. ఆర్థిక ఇబ్బందులకు తోడు మద్యానికి బానిసయ్యాడు. రాత్రి ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య రజిత, కుమార్తెలు శ్రీనిధి, శ్రీహిత ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

## బోథ్ కళాశాల ప్రిన్సిపాల్‌పై కేసు

**బోథ్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కోవ విఠల్‌పై ఒకట టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్‌కు చెందిన తబస్సు ఖానమ్‌కు ఉద్యోగం ఇప్పిస్తానని లక్ష తీసుకున్నారని పేర్కొన్నారు. అనంత సొల్యూషన్ ఔట్సోర్సింగ్ ద్వారా గతేడాది ప్రభుత్వ పాఠశాల బాలక్ మందిర్‌లో కాంట్రాక్ట్ టీచర్‌గా ఉద్యోగం కల్పించినట్లు తెలిపారు. ఏడు నెలల పాటు ఉద్యోగం చేయగా, కేవలం ఒక నెలకు సంబంధించి రూ.16వేల వేతనం చెల్లించినట్లు బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఆరు నెలల వేతనం ఇవ్వకపోవడంతో విధులు మానేసినట్లు తెలిపారు. ఈ విషయమై తనను మోసం చేసినట్లు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వివరించారు.

### డయల్ 100 సిబ్బంది విధులకు

## ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

**నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
అత్యవసర సమయంలో ఉపయోగించాల్సిన డయల్ 100 సేవలను మద్యం మత్తులో దుర్వినియోగపరిచిన ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేశ్ తెలిపారు. సర్సాపూర్ (జి) మండల కేంద్రంలో బుధవారం రాత్రి కానిస్టేబుల్ చౌహాన్ కృష్ణ, మోహన్ పెట్రో కార్ విధులు నిర్వహిస్తుండగా మండల కేంద్రానికి చెందిన తక్కల మహేష్ మద్యం మత్తులో డయల్ 100కు పలుమార్లు ఫోన్ చేసి న్యూసెన్స్ చేశాడు. దీంతో మహేష్పై కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

**మందమర్రి, జూలై 17 (ప్రభాత సమాచారం)**
మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని సారంగపల్లిలో ఆసంపల్లి స్వామి ఇంట్లో చోరీ జరిగింది. బాధితుడు తెలిపిన వివరాల మేరకు స్వామి పది రోజులక్రితం ఇంటికి తాళం వేసి కుటుంబసభ్యులతో కలిసి ఊరెళ్లాడు. బుధవారం ఇంటికి వచ్చిచూడగా తాళం తీసి ఉంది. వెంటనే లోనికి వెళ్లి బీరువాను తెరిచి చూడగా రూ.22 వేల నగదు కనిపించలేదు. దీంతో చోరీ జరిగిందని గుర్తించిన బాధితుడు గురువారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఇటీవల పట్టణంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో జనం భయభ్రాంతులకు గురవుతున్నారు.




### విద్యార్థులు చట్టాలపై

## అవగాహన పెంచుకోవాలి

**బెల్లంపల్లి, జూలై 17 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో "గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యతోపాటు సామాజిక జ్ఞానం ఎంతో అవసరం అన్నారు. చట్టాలు రాజ్యాంగంపై ప్రతి విద్యార్థికి తగినంత అవగాహన తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎ. శివ కృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ దేవేందర్ రెడ్డి బెల్లంపల్లి సిర్పూర్ ఏపీపీలు, ఏజీపీ అడ్వొకేట్లు పాల్గొన్నారు.

**హాస్టల్ తనిఖీ చేసిన న్యాయమూర్తి...**
కళాశాలలోని విద్యార్థుల నిర్వహణలో నడుస్తున్న మూడు హాస్టళ్లను ఆకస్మికంగా సందర్శించి, వసతి గదులు, డైనింగ్ హాల్, కిచెన్, స్టోర్ రూమ్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో ప్రత్యేకంగా ముఖాముఖి మాట్లాడుతూ... వారి సమస్యలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు. తరగతి గదులు, ల్యాబొరేటరీలు, వర్క్‌షాప్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, కౌన్సిలింగ్ హాల్, కార్యాలయం తదితర ముఖ్య విభాగాలను పరిశీలించి, నిర్వహణ ప్రమాణాలను ప్రశంసించారు.

### మాస్టర్స్ ఆఫ్ ఆర్ట్స్ తెలుగులో

## గోల్డ్ మెడల్ అందుకున్న మండల వాసి

**జన్నారం, జూలై 17 (ప్రభాత సమాచారం)**
మండలంలోని పొక్కల్ గ్రామపంచాయతీ పరిధిలోని చెరుకు గూడెం గ్రామానికి చెందిన డోలి మల్లేష్ కుమార్తె డోలి సోని మాస్టర్స్ ఆఫ్ ఆర్ట్స్ తెలుగులో గోల్డ్ మెడల్ అందుకుంది. డిచ్ పెల్లి తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ లో మంగళవారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకుంది. గోల్డ్ మెడల్ అందుకున్న డోలిసోనిని గ్రామస్తుల అభినందించారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వసతులు కల్పించాలి



జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

కాగజ్‌నగర్, జూలై 17 (ప్రభాత సమాచారం)
నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయి వసతులు కల్పించి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాతో కలిసి విద్యుత్, రోడ్లు భవనాలు, హౌసింగ్, మిషన్ భగీరథ శాఖల అధికారులు, తహసిల్దార్ లతో కలిసి బోరిగం గ్రామ శివారులో నిర్మించిన రెండు పడక గదుల ఇండ్లలో పూర్తి స్థాయిలో వసతులు కల్పించి మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధం చేసే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... రెండు పడక గదల ఇండ్లలో లబ్ధిదారులకు అవసరమైన వసతులను పూర్తి స్థాయిలో కల్పించాలని తెలిపారు. మొత్తం 12 బ్లాక్ లలో 228 రెండు పడక గదుల ఇండ్లను నిర్మించడం జరిగిందని, ఇంకా మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం, మిషన్ భగీరథ త్రాగునీరు, పెయింటింగ్, కిటికీలు, తలుపులు, అంతర్గత రహదారుల నిర్మాణాలు ఇతర అన్ని పనుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. త్వరలో మంత్రుల చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించేందుకు ఇండ్లను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, హౌసింగ్ పి. డి. వేణుగోపాల్, మండల తహసిల్దార్ మధుకర్, రోడ్లు భవనాల శాఖ అధికారులు, గుత్తేదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నిరుద్యోగులను మోసగించిన మైక్రో ఫైనాన్స్

## చైర్మన్‌ను అరెస్టు చేయాలి

ఉట్నూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)
ఉమ్మడి జిల్లాలోని నిరుద్యోగులకు ఆశలు చూపెట్టి ఉద్యోగాలు ఇస్తామని కోట్ల రూపాయలు దండుకొని పరారైన డిజిటల్ మైక్రో ఫైనాన్స్ చైర్మన్ కృష్ణను వెంటనే అరెస్టు చేయాలని బీజేపీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ డిమాండ్ చేశారు. ఉట్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంతో పాటు ఉట్నూరు, జైనూర్లలో డిజిటల్ మైక్రోఫైనాన్స్ కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని మేనేజర్లు , డైరెక్టర్లు, క్లర్కులు లాంటి ఉద్యోగాలు ఇస్తామంటూ నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి మోసగించిన కృష్ణ పై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అమాయక గిరిజన నిరుద్యోగులను మోసం చేయడానికి వలసవాదులు వస్తున్నారని సేవ పేరుతో దోపిడీలకు పాల్పడుతున్న వారిపట్ల అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజలు సైతం మోసపూరిత మాటలను నమ్మి డబ్బులు ఊరికే వస్తాయని భ్రమ పడవద్దు అన్నారు. ఈ సమావేశంలో జాతీయ నాయకులు శ్రీరామ్ నాయక్, మాజీ జడ్పీటీసీ సాదిగే గంగన్న, జిల్లా కార్యదర్శి కొందేరి రమేష్, సిపతి లింగాగౌడ్, అడిగే రాజేశ్వర్, శ్రీనివాస్, బానోత్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## దేశీదారులు స్వాధీనం



భీంపూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)
భీంపూర్ మండలంలో గురువారం ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన దాడుల్లో దేశీదారు లభ్యమైనట్లు ఎక్సైజ్ సీఐ విజేందర్ పేర్కొన్నారు. మండలంలోని వడూరు గ్రామానికి చెందిన అర్కు దాము, గెడం విట్టల్ నిషేధిత మహారాష్ట్ర దేశీదారు అమ్ముతుండగా పట్టుబడ్డారని, నిందితుల నుంచి 4, 500 విలువ చేసే దేశదారుని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై వెంకటేశ్వర్ వైద్య, సిబ్బంది పాల్గొన్నారు

## పెద్దమ్మ తల్లికి బోనాలు..

జన్నారం, జూలై 17 (ప్రభాత సమాచారం)
జన్నారం మండలంలోని పోనకల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం పెద్దమ్మ తల్లికి బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ఒక్కపొద్దులతో ప్రతి ఇంటి నుండి మహిళలు బోనం ఎత్తుకొని ముదిరాజుల కులదేవత పెద్దమ్మ గుడి వరకు డప్పులతో ముదిరాజ్ సంఘం సభ్యులు వెళ్లారు. పెద్దమ్మ తల్లికి పూజలు అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. అధిక సంఖ్యలో ముదిరాజులు పాల్గొన్నారు.



# వర్షాల కోసం పొన్నారం రైతుల పూజలు

మందమర్రి, జూలై 17 (ప్రభాత సమాచారం)
వర్షాకాలం సీజన్ ఆరంభమై దాదాపు రెండు నెలలు కావస్తున్నా సరైనా వర్షాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు కురువాలని కోరుతూ మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం పొన్నారం గ్రామ రైతులు గురువారం కప్పతల్లి, ఊరు పోచమ్మ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పల్లకీ ఊరేగింపు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని సంప్రదాయబద్ధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ ఊరికి మేలు జరగాలన్న నమ్మకంతో మొక్కులు చేశాం. అమ్మవారి కృపతో త్వరలోనే చల్లని వర్షాలు కురుస్తాయని ఆశిస్తున్నామనని పేర్కొన్నారు.



# జీవితంపై విరక్తితతో రైతు ఆత్మహత్య

బెజ్జూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)
బెజ్జూర్ మండలంలోని కొత్తగూడ గ్రామానికి చెందిన లెండిగురి భీమ్రావు(58) ఉరివేసుకొని బుధవారం రాత్రి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై సర్తజ్ పాషా తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం లేండుగురి భీమ్రావు భార్య గత ఏడు సంవత్సరాల క్రితమే చనిపోయింది. భార్య మృతి చెందడంతో భర్త మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పక్క చేను రైతు శంకర్ పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి ఎస్ఐ చేరుకొని కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. రైతు శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## క్షుద్ర పూజలు కలకలం

బెల్లంపల్లి, జూలై 17 (ప్రభాత సమాచారం)
బెల్లంపల్లి పట్టణం కన్నాల బస్తీలో ఓ ఇంటి ఎదుట క్షుద్ర పూజలు ఘటన గురువారం కలకలం రేపింది. పట్టణంలోని కన్నాల బస్తిలో పెండెం మధూకర్ అనే సింగరేణి కార్మికుడు ఇంటి ముందు క్షుద్ర పూజలు చేశారు. మధుకర్ విధులకు వెళ్లేందుకు ఇంటి నుంచి ఐదు గంటల సమయంలో బయటకు వచ్చాడు. ఇంటి ముందు వాకిట్లో నిమ్మకాయలు, మిరప, కాయలు, కుంకుమ, పసుపు బొట్లుపెట్టి, అన్నం ముద్దలు పెట్టి క్షుద్ర పూజలు చేశారు. తన కుటుంబానికి హానిచేయాలని క్షుద్ర పూజలు చేసి ఉంటారని ఆందోళన వ్యక్త చేశారు. ఈ సంఘటన బస్తీ ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తోంది. తనకి గిట్టని వారు క్షుద్ర పూజలు చేశారని మధుకర్ తెలిపాడు. పోలీసులు తగిన చర్యలు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.





## జూనియర్ కళాశాల తనిఖీ

ముథోల్, జూలై 17 (ప్రభాత సమాచారం)
ఇంటర్మీడియట్ బోర్డు హైదరాబాద్ జాయింట్ సెక్రటరీ శ్రీ వెంకటేశ్వర్ రావు ఉదయం స్టాఫ్ మీటింగ్ నిర్వహించి అడ్మిషన్స్ సంఖ్య ఇంకా పెంచాలని మరియు విద్యార్థుల హాజరు శాతం పెంచాలి అలాగే అధ్యాపకులు ప్రిన్సిపాల్, విద్యార్థులు సమయ పాలన పాటించి కళాశాల రిజల్ట్ పెంచాలని సూచించారు, కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అబ్దుల్ రహమాన్ అధ్యాపకులు గంగాధర్ ప్రశాంత్ గణేష్, కళాశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

## అవగాహన సదస్సు

నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)
మంజులాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్మల్ పోలీస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు "ఈవ్ టీజింగ్, పోక్సో చట్టం"పై నిర్మల్ రూరల్ ఎస్ఐ లింబాద్రిచే అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. విద్యార్థులందరు క్రమం తప్పకుండా పోలీసులు తెలిపిన జాగ్రత్తలను పాటిస్తూ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే విధిగా పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలియజేయాలని చెప్పారు. పోకిరీలు, జులాయిలు వేధిస్తే 1098 కి కాల్ చేయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే జాగ్రత్త పడాలని చెప్పారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ మాట్లాడుతూ... పోలీస్ వారు చెప్పినట్లు నడుచుకొని మంచి అలవాట్లను అలవర్చుకొని ఉజ్వల భవిష్యత్తు నిర్మించుకోవాలని కోరారు.

## పల్సిలో బోనాల సమర్పణ

కుభీర్, జూలై 17 (ప్రభాత సమాచారం)
కుభీర్ మండలంలోని పల్సి గ్రామంలోని విద్యా భారతి పాఠశాలలో గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు అమ్మవారికి బోనాల సమర్పణ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు. ముందుగా పాఠశాల నుండి శోభా యాత్రగా వెళ్లి గజ్జలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలను సమర్పించారు. అనంతరం పాఠశాల కు చేరుకుని విద్యార్థులు ఉపాధ్యాయులు కోలాటంతో పాటు అమ్మవారి వేషధారణలో అందరినీ అలరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం దోలె వార్ పోతున్న, పాఠశాల సిబ్బంది ఉన్నారు.



# ఆసిఫాబాద్‌లో దంచికొట్టిన వర్షం



**ఆసిఫాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ఆసిఫాబాద్‌తో పాటు, కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో గురువారం గంట పాటు భారీ వర్షం కురిసింది. ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటల ప్రాంతంలో ఆకాశం ఒక్క సారిగా మేఘావృతమై కారు మబ్బులతో చిమ్మచీకట్లు అలుముకున్నాయి. సుమారు గంట సేపు ఎడతెరిపి లేకుండా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. భారీ వర్షం కురువడంతో పట్టణంలోని పలు కాలనీలు జలమయం అయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక పోవడంతో పైకాజీగర్ కాలనీలో వరద నీరు భారీగా వచ్చి చేరింది. రోడ్లు చెరువులను తలపించాయి. దీంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భారీ వర్షం కురిసినప్పుడల్లా కాలనీలో వరద నీరుతో నిండుకుపోయి పూర్తిగా జలమయమవుతున్నాయని, సంబంధిత అదికారులకు ఈ విషయాన్ని విన్నవించినా పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షంతో పట్టణంలోని ప్రధాన కూడలి వద్ద వరద నీరు రోడ్లపై వచ్చి చేరడంతో పాదాచరులకు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. బ్రాహ్మణవాడలో రోడ్లపై వరద నీరు భారీగా వచ్చి చేరింది. చెక్ పోస్టు కాలనీ, జన్కాపూర్, ఎస్సీ కాలనీ వరద నీరు వచ్చి చేరడంతో రోడ్లన్ని బురద మయంగా మారాయి. కాగా జిల్లాలోని ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, సిర్పూర్(టి)లో గురువా రం అత్యధిక వర్షపాతం నమోదు అయింది. ఆసిఫాబాద్ మండలంలో 33 మిల్లీమీటర్లు, కాగజ్‌నగర్‌లో 57.3, సిర్పూర్(టి)లో 36.3, రెబ్బెనలో 27, కౌటాలలో 9.5 కెరమెరిలో 7.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు అయింది. కాగజ్‌నగర్ పట్టణంలో ఉదయం పది గంటలకు భారీ వర్షం కురిసింది. గంట పాటు వర్షం కురువడంతో లోతట్టు ప్రాంతాలైన సంజీవయ్య కాలనీ, మార్కెట్ ఏరియాలో పలు కాలనీల్లోకి వరదనీరు చేరింది. దిగువన ఉన్న ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. పలు దుకాణాల్లో బయట ఉన్న సామగ్రి తడిసి పోయింది. డ్రమ్ములు వరదలో కొట్టుక పోయాయి. శ్రీరాంకాలనీతో పాటు పాకిజానగర్‌లో డ్రైనేజీ నిండిపోయి ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. మండలంలో కూడా ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలైన సీబాపు కాలనీ, భట్టుపల్లితో పాటు పలు కాలనీల్లోని ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.



# సింగరేణి పీఆర్‌ఓకు డాక్టరేట్

**మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)**
సింగరేణి ప్రజా సంబంధాల అధికారి (పీఆర్‌ఓ)గా విధులు నిర్వహిస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ సమర్పించిన పరిశోధన అధ్యయనానికి తెలంగాణ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. 'సాంఘిక, రాజకీయ ఉద్యమాల్లో సామాజిక మాధ్యమాల పాత్ర, తెలంగాణ ఉద్యమంపై కేసు స్టడీ' అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక అధ్యయనానికి నిజామాబాద్ లోని తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన రెండవ స్నాతకోత్సవంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ ఛాన్స్ లర్ జిష్ణుదేవ్ వర్మ నుంచి డాక్టరేట్ సర్టిఫికెట్ ను శ్రీరాముల శ్రీకాంత్ స్వీకరించారు. ఉవ్వెత్తున సాగిన తెలంగాణ ఉద్యమంలో యువత అగ్రభాగంలో నిలిచారని, దీనికి ఉద్యమ ఆకాంక్షను విస్తృతంగా జనబహుళ్యంలోకి తీసుకెళ్లడంలో సామాన్యుల భావ వ్యక్తీకరణకు సోషల్ మీడియా దోహదపడిందని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ విధంగా సోషల్ మీడియా కీలక భూమిక పోషించిందని వివరిస్తూ శ్రీకాంత్ తన పరిశోధన పత్రాన్ని సమర్పించారు.

### శ్రీకాంత్‌ను అభినందించిన సీఎండీ...

ఇప్పటి వరకు సింగరేణి ఉద్యోగుల్లో పీ హెచ్ డీ సాధించిన వారు కొద్ది మంది మాత్రమే ఉన్నారని, ఓ పక్క ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత చదువుల పట్ల జిజ్ఞాసతో శ్రీకాంత్ పీ హెచ్ డీ సాధించడం అభినందనీయమని సింగరేణి ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరామ్ పేర్కొన్నారు. వృత్తి బాధ్యతలను నిర్వర్తిస్తూ ఉన్నత విద్యార్హతలు సాధించాలనుకునే వారికి ప్రేరణను ఇచ్చారని, తన పరిశోధన అనుభవంతో సింగరేణి ప్రజా సంబంధాల విభాగానికి కూడా మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై ఫిర్యాదు



**జన్నారం, జూలై 17 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌పై సోషల్ మీడియా వేదికగా అసత్యపు ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముజాఫర్ అలీ ఖాన్, ఏఎంసీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిజిటల్ మైక్రో ఫైనాన్స్ వ్యవహారంలో అనవసరంగా కొందరు పనిగట్టుకుని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, వెడ్మ ఫౌండేషన్ పై సోషల్ మీడియాలో తప్పుడు పోస్టు చేస్తూ బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారని, డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కు మరియు ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌కు ఎటువంటి సంబంధం లేదని, కావాలనే కొందరు సోషల్ మీడియాలో అబద్దాపు ప్రచారాలు చేస్తున్నారని అట్టి వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఇసాక్, సుధాకర్ నాయక్, మచ్చ శంకరయ్య, దుమల్ల రమేష్, నందు నాయక్, మామిడిపెల్లి ఇందయ్య, లకావత్ తిరుపతి ,షాకీర్ అలీ,రాకేష్ పాల్గొన్నారు.

# ఆవోపా ఆధ్వర్యంలో ఆషాఢమాసం తీర్థాలు



**లక్షెట్టిపేట, జూలై 17 (ప్రభాత సమాచారం)**
అవోపా లక్షెట్టిపేట్ మంచిర్యాల జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో కిషన్ రావు పేట శ్రీ నాగపెల్లి లక్ష్మి నరసింహా స్వామీ ఆలయ ఆవరణలో ఆషాడమాస పోచమ్మ తీర్థాలు నిర్వహించారు. ఇందులో భాగంగా లలలితా సహస్ర పారాయణం, విష్ణు సహస్ర పారాయణం, పోచమ్మ తల్లి, లక్ష్మి నరసింహా స్వామీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలకు, జంటలకు ఆటల పోటీలు, తంబోలా ఆటలతో అలరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆవోపా ప్రధాన కార్యదర్శి సిరిపురం శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శులు గుండా ప్రభాకర్, పల్లెర్ల శ్రీహరి, జిల్లా అధ్యక్షులు వొజ్జల రాజమౌళి, టౌన్ అధ్యక్షులు కొత్త కిరణ్ కుమార్, జిల్లా ప్రధాన కార్య దర్శి - కొంజర్ల శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి చింతల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి అక్కేనపల్లి రవీందర్, పట్టణ కోశాధికారి దొమ్మాటి శ్రీకాంత్, మహిళా అధ్యక్షురాలు వొజ్జల రమాదేవి సభ్యులు సత్తయ్య మనోహర్ సుదర్శన్ భీమన్న సంతోష్ శ్రీనివాస్ సత్తయ్య రామచందర్ రాజశంకర్ మహిళా సభ్యులు పావని సువర్ణ ధనలక్ష్మి కవిత లావణ్య శైలజ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని భోజనం పెడుతున్నారు



**లక్షెట్టిపేట, జూలై 17 (ప్రభాత సమాచారం)**
పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠ శాలలో కొద్ది రోజులుగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదం టూ విద్యార్థుల తల్లితండ్రులు గురువా రం ఆందోళన చేపట్టారు. విద్యార్థులకు ఇలాంటి భోజనం పెడుతున్నారేంటని మధ్యాహ్న భోజన నిర్వాహకులను ప్రశ్నిస్తే తమ ఇష్టం అంటూ ఇష్టారీతిన మాట్లాడుతున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. నాణ్యత లేని భోజనం తినలేకపోతున్నామంటూ పి ల్లలు ఇంటికి వచ్చి ఏ డుస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజుల క్రితం సుమారు 10మంది విద్యార్థులకు భోజనం సరిపోలేదని, సగం కడుపు తోనే తరగతి గదిలోకి వెళ్లగా ఉపాధ్యాయులు గమనించి విద్యార్థు లకు బిస్కట్ ప్యాకెట్లుఅందించినట్లు విద్యార్థులు, తల్లితండ్రులు చెబుతున్నారు. ఈ విషయంపై విద్యార్థుల తల్లితండ్రులు పాఠశాలకు చేరుకుని హెచ్‌ఎంతో పాటు ఇన్‌చార్జిలను నిలదీసారు. వెంటనే మధ్యాహ్న భోజన కా ర్మికులను మార్చాలని రెండు రోజుల క్రితం హెచ్‌ఎంకు వినతిపత్రం ఇచ్చా రు. కానీ నేటికీ ఎలాంటి చర్యలు చేపట్టలేదంటూ పేరెంట్స్ ఆదేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎంఈవో శైలజ మాట్లాడుతూ విద్యార్థులకు భో జనం సరిగ్గా పెట్టడం లేదని తల్లితండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ వి షయం కార్మికులకు చెబితే వాళ్లు తమ మాట లెక్క చేయడం లేదన్నారు. ఏళ్ల నుంచి ఇక్కడే పనిచేస్తున్నాం ఎలా పెట్టాలో తెలియదా అంటూ సమాధానం ఇస్తున్నారని ఎంఈవో చెప్పుకొచ్చారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం అన్నారు.

## గిరిజన సంక్షేమశాఖలో సిఆర్‌టిల నియామకానికి
# దరఖాస్తుల ఆహ్వానం

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా

**మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన సంక్షేమశాఖలో సి.ఆర్.టి.ల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు (వరుసగా 4 సంవత్సరాలు) ఏ జిల్లా నందు చదివిన అభ్యర్థులు ఆ జిల్లా స్థానిక అభ్యర్థులుగా పరిగణించబడతారని, ఇంటర్మీడియట్, డి. ఈడి., టిఈటి పేపర్-1 తప్పనిసరిగా ఉత్తీర్ణులై ఉండాలని, అభ్యర్థులను వ్రాత పరీక్ష, మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. స్థానిక గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, బాలికల పాఠశాలలలో మహిళ అభ్యర్థులను నియమించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ సాయంత్రం 5గంటల లోపు జిల్లా గిరిజన సంక్షేమశాఖ శాఖ కార్యాలయంలో దరఖాస్తుతో సరైన ధృవపత్రాలు జతపరిచి సమర్పిం చాలని, 25వ తేదీన వ్రాత పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఒప్పంద పద్ధతిన
# పోస్టుల భర్తీకి చర్యలు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ వైద్య విధాన పరిషత్ - జిల్లా ఆసుపత్రుల ప్రధాన కార్యాలయం పరిధిలోని ఆసుపత్రులలో ఒప్పంద సేవల పద్దతిలో పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. 9 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు (జనరల్ మెడిసిన్-2, గైనకాలజిస్ట్ - 2, అనస్తీషియాలజీ-2, జనరల్ సర్జరీ-1, పిడియాట్రిక్స్-2) పోస్టులు భర్తీ చేయడం జరుగుతుందని, ఎం.బి.బి.ఎస్.తో పాటు సంబంధిత స్పెషలిటీలో డిగ్రీ / డిప్లొమా కలిగి ఉండి, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో నమోదు కాబడి ఉండాలని తెలిపారు. అభ్యర్థులు ఈ నెల 19వ తేదీ ఉదయం 10.30 గం?లకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-24లో గల జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు, ప్రధాన కార్యాలయంలో నిర్వహించనున్న వాక్-ఇన్-ఇంటర్వ్యూకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, నకలు ప్రతులతో హాజరు కావాలని, వివరాలకు www.mancherial. telangana. gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పిల్లలలో పోషక ఆహార లోపాన్ని నియంత్రించాలి

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)

పిల్లలలో పోష క ఆహార లోపం నిష్పత్తిని తగ్గించా లని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, యూనిసెఫ్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పిల్లలలో పోషక ఆహార లోపం కలిగి న వారిని గుర్తించేందుకు క్షేత్రస్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ అధికారులు సంయుక్తంగా యూనిసెఫ్ బృందం వారి సహకారంతో సర్వే నిర్వహించి పోషక ఆహార లోపం గల వారిని గుర్తించాలని, వారికి సకాలంలో పోషక ఆహారం, అవసర మైన మందులు అందించి పోషకాహారాలు లోపాన్ని అధిగమించేందుకు చర్యలు తీసు కోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, యూనిసెఫ్ పోషకాహార నిపుణురాలు డా. ఖ్యాతి తివారి, న్యూట్రిషన్ ఆఫీసర్ రేష, బృంద సభ్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






### ర్యాగింగ్‌కు పాల్పడితే..

## కఠిన చర్యలు తప్పవు

ఖానాపూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)

విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి కేసులు నమోదైతే మంచి భవిష్యత్తును కోల్పోతారని ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ అన్నారు. గురువారం నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని, ర్యాగింగ్ వల్ల అమాయక విద్యార్థులు మానసిక శోభకు గురై ఆత్మహత్య పాల్పడితే కేసుల్లో ఇరుక్కుని తమ ఉజ్వల భవిష్యత్తు నాశనం అవుతుందని వివరించారు. ఈ సందర్భంగా చట్టరిత్యా విధించే శిక్షలపై అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ అధికారి క్యాతం సంతోష్ రెడ్డి, అధ్యాపకులు సరిత, హమీద్, మోహన్, రవీందర్, రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# చదువు ఒకటే పేదరికాన్ని నిర్మూలిస్తుంది

లక్సెట్టిపేట, జూలై 17 (ప్రభాత సమాచారం)

యువ భారత్ శక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట్ మండలం, తలమల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాతల సహాయ సహకారాలతో స్కూల్ బ్యాగ్స్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఇంచార్జి బియ్యాల దినేష్ మాట్లాడుతూ వర్షాకాలం వల్ల సరైన బ్యాగులు లేక పుస్తకాలు తడిచి నిరుపేద విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు అనే విషయం తెలుసుకొని వారికి మా వంతు సహాయం అందించాలి అనే ఉద్దేశంతో విద్యార్థులకు బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులకు బ్యాగ్స్ అందించడానికి ఆర్థిక సహాయం చేసిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మాట్లా డుతూ మారుమూల ప్రాంతమైన తమ పాఠశాలకు వచ్చి విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందించిన ఫౌండేషన్ సభ్యులను కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మణ్, రాంఅశోక్ కుమార్, సుగుణ, పోలీస్ అధికారి రవీందర్, ఫౌండేషన్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జ్ దినేష్ పాల్గొన్నారు.



### పంట నష్టపోయిన రైతులకు

## పరిహారం చెల్లించాలి

### మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

బెజ్జూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)

బెజ్జూర్ మండలంలోని సోమిని, తలాయి, తిక్కపల్లి గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పర్యటించారు. వ్యవసాయం చేస్తున్న రైతుల పంట పొలాలు,పత్తి పంటలు అన్ని నీట మునగడంతో రైతులు దుఃఖ సాగరంలో మునిగి పోయారు. ఈ ఏటా పంట చేతికి వస్తుందనే రైతుల ఆశలు అడియాసలు అయ్యాయి. గత 4 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో పంట పొలాలు అన్ని నీట మునగడంతో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప పంటలను పరిశీలించి రైతులను పరామర్శించారు. నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘ కాలిక వ్యాధుల నివారణకు చర్యలు



### ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జితేందర్ రెడ్డి

నార్నూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)

దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జితేందర్ రెడ్డి అన్నా రు. గురువారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాల యంలో ఆరోగ్య భద్రత కోసం ముందడుగు వేయండి కార్యక్ర మంలో భాగంగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యాధి నిర్ధారణ పరీక్షలు బీపీ, షుగర్, క్షయ వ్యాధి, హైప టైటిస్, బీఅండ్‌సీ, సుఖ వ్యాధులు, హెచ్ఐవీ లకు సంబంధించి వ్యా ధి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యాధి నిర్ధారణ అనం తరం బాధితులకు ఉచితంగా మెరుగైన వైద్య సేవ లను అందిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొ న్నారు. అపరిశుభ్రత లోపించకుండా చూడాలని, శుభ్రత పాటించడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో తులసీదాస్, హెల్త్ సూపర్‌వైజర్ చరణ్ దాస్, వైద్య సిబ్బంది నాగరాజు, రంజిత్, దుర్గ ప్రసాద్, ప్రియాంక, ఈశ్వర్, దినేష్, ఆశా కార్యకర్తలున్నారు.

యూరియా కోసం రైతుల అవస్థలు

### అధికారుల తీరుపై మండిపడ్డ

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



కాగజ్‌నగర్, జూలై 17 (ప్రభాత సమాచారం)

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సకాలంలో యూ రియా, ఎరువులను పంపిణీ చేస్తున్నట్లు స్ప ష్టంగా పేర్కొంటున్నప్పటికీ కాగజ్‌నగర్ వ్య వసాయ డివిజన్ పరిధిలో అందుకు భిన్నం గా ఉందని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. డివిజన్ పరిధిలో దళారులు ఇష్టారాజ్యంగా యూరియాను అధిక ధరకు విక్రయిస్తున్నారు. వ్యవసాయ అధికారులకు తెలిసిన ప్పటికీ చర్యలు తీసుకోకపోవ డం గమనార్హం అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. భారీ వర్షంలోనూ కాగజ్‌నగర్ వ్యవసాయ మార్కెట్ సొసైటీ కార్యాలయం ఎదుట యూరియా కోసం వర్షంలో తడుస్తూ బారులు తీరారు. బెజ్జూరు మండలంలో సలుగు పెల్లి గ్రామం లోని వ్యవసాయ సొసైటీ కార్యాలయంలో రైతులకు విక్రయించాల్సిన యూరియాను మార్తడి గ్రామంలోని ఓ నాయకుడి ఇంటి ఎదుట అధిక ధరలకు విక్రయి స్తున్నట్లు ఆ గ్రామాన్ని సందర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. సత్వరమే ఉన్నతాధికారులు స్పందించి రాయితీ యూరియాను అరులైన రైతులకు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నిర్మల్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతర కృషి

### ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)

నిర్మల్ నియోజక అభివృద్ధికి ప్రభుత్వ నిధులను తీసుకొచ్చి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అన్నా రు. గురువారం నిర్మల్ సారంగాపూర్ మం డలంలో పర్యటించి పలు అభివృద్ధి పనుల కు శంకుస్థాపన చేశారు. జోలినాల మరమ్మతులు పీఏసీఎస్ భవనాల నిర్మాణం అభివృద్ధి పనులను ప్రారంభించి, సకాలంలో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు బిజెపిలో పలువురు చేరిక. భారతీయ జనతా పార్టీలో గురువారం నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మామిడా మండలం కోటికల్ గ్రామం చెందిన పలువురు నాయకులు పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాను అందించారు పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి సహాయనిధి కింద చెక్కులను పోతన కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తా: తాంసి ఎస్సై



తాంసి, జూలై 17 (ప్రభాత సమాచారం)

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని తాంసి కొత్త ఎస్సై జీవన్ రెడ్డి తపేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాశ్ నాయకులతో ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మం డలంలో శాంతి భద్రతలను పటిష్టంగా నిర్వహిస్తానని, ప్రజల తో సమన్వయం కొనసాగిస్తూ న్యాయమైన పద్ధతిలో విధులు నిర్వర్తిస్తానని చెప్పారు. చట్టం కంటే ఎవరూ ఎక్కువ కాదని, నేరాలను అరికట్టేందుకు పోలీసు విభాగం కట్టుబడి పనిచే స్తుందని తెలిపారు. మండలంలో నేరాల నియంత్రణకు ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమ దందాలు కొనసాగితే వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు వ్యస నాలకు బానిస కాకుండా ప్రజాప్రతినిధులు చొరవ చూపా లన్నారు. మద్యం, గుట్కా, జర్దా, తంబాకు వంటి వ్యసనాలకు అలవాటు పడకుండా తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి పెట్టాలని తెలిపారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ తాంసి మండల నాయ కులు రఘు, రమణ, మలపతి అశోక్, గోవర్ధన్ రెడ్డి, చంద్ర న్న,మహేందర్, నాగ రెడ్డి, లక్ష్మీపతి, నర్సింగ్, మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

కాగజ్‌నగర్, జూలై 17 (ప్రభాత సమాచారం)

సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ పట్టణ బీజేపీ అధ్యక్షులు శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. వార్డులలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, కార్తీక్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.





# ఫ్యామిలీ మ్యాన్‌గా మారిన పుష్పరాజ్..

పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ 'పుష్ప' తర్వాత ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అట్లీ సినిమా చేస్తున్నారు. ప్రస్తుతం తన బిజీ షెడ్యూల్ నుంచి కాస్త బ్రేక్ తీసుకున్న బన్నీ ఫ్యామిలీతో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్నారు. భార్య స్నేహ, పిల్లలు అయాన్, అర్హలతో కలిసి అమెరికాలోని యూనివర్సల్ స్టూడియోస్ ని సందర్శించారు. అక్కడ పిల్లలతో క్వాలిటీ సమయాన్ని గడుపుతున్నారు.ఇందుకు సంబంధించిన ఫొటోలను అల్లు అర్జున్, తన భార్య స్నేహారెడ్డి సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. చాలా రోజుల తర్వాత అల్లు అర్జున్ ఫ్యామిలీతో కలిసి ఉన్న పిక్ షేర్ చేయడంతో అభిమానులు లైకుల వర్షం కురిపిస్తున్నారు. 'హార్ట్' ఎమోజీస్ తో కామెంట్ సెక్షన్ నింపేశారు. "స్వీట్ ఫ్యామిలీ", "హ్యాపీ ఫ్యామిలీ" అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు. ఫొటోలో ఫ్యామిలీ అంతా బ్లాక్ డ్రెస్ ధరించి పర్ఫెక్ట్ ఫ్యామిలీ పోట్రైట్ లా ఉంది. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ - అట్లీ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 'AA22 x A6' అనే వర్కింగ్ టైటిల్ తో రూపొందనున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఆగస్టు లేదా సెప్టెంబర్ షూటింగ్ ప్రారంభం కానుంది. సైన్స్ ఫిక్షన్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ నిర్మిస్తోంది. దాదాపు రూ. 800 కోట్లు ఈ ప్రాజెక్ట్ కోసం ఖర్చు చేస్తున్నట్లు సమాచారం. ఇందులో అల్లు అర్జున్ ఇప్పటివరకు కనిపించిన డిఫరెంట్ లుక్ లో కనిపించబోతున్నట్లు టాక్. దీంతో పాటు బన్నీ నాలుగు పాత్రల్లో కనిపించబోతున్నారనే వార్త మరింత ఆసక్తిని పెంచుతోంది. బాలీవుడ్ నటి దీపికా పదుకొనే ఇందులో హీరోయిన్ గా నటిస్తోంది.

## విజయ్ కి తీవ్ర అనారోగ్యం.

టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండకు డెంగ్యూ రావడంతో ఆసుపత్రిలో చేరినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం విజయ్ పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు సమాచారం. ఈ నెల 20వ తేదీన ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని విజయ్ కానీ, కుటుంబ సభ్యులు ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇదిలా ఉండగా విజయ్ దేవరకొండ కొత్త చిత్రం 'కింగ్‌డమ్' ఈ నెల 31న విడుదల కానుంది. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. సత్యదేవ్ విజయ్ దేవరకొండకు సోదరుడిగా కనిపిస్తున్నాడు. వీరిద్దరి సంబంధించిన పాటను కూడా మూవీ టీం ఇటీవల రిలీజ్ చేసింది. ఈ సినిమా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూనర్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై రాబోతుంది. అయితే ఈ మూవీ మార్చి 30న విడుదల కావాల్సింది. కానీ పోస్ట్ ప్రొడక్షన్ పనుల ఆలస్యం కారణంగా వాయిదా పడింది.





## నటి రన్యారావుకు బిగ్ షాక్..

కన్నడ నటి రన్యారావుకు బిగ్‌షాక్ తగిలింది. గోల్డ్ స్మగ్లింగ్ కేసులో రన్యారావుకు ఏడాది జైలు శిక్ష విధిస్తూ బెంగళూరు కోర్టు తీర్పు వెలువరించింది. విదేశీ మారక ద్రవ్య పరిరక్షణ, స్మగ్లింగ్ కార్యకలాపాల నివారణ బోర్డు ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే కేసులో రన్యారావుతో పాటుగా మరో ఇద్దరు నిందితులైన తరుణ్ కొండారు రాజు, సాహిల్‌లకు కూడా ఇదే శిక్ష విధించినట్లు బోర్డు తెలిపింది. అంతేకాకుండా శిక్షా కాలంలో బెయిల్ కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం లేదంది. ఈ కేసు గురించి ప్రతి మూడు నెలలకొసారి విచారణలు జరుగుతాయని కోర్టు స్పష్టం చేసింది.దుబాయ్ నుంచి బంగారాన్ని అక్రమంగా తరలిస్తూ బెంగళూరు ఎయిర్‌పోర్టులో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయింది రన్యారావు. రన్యారావు నుంచి 14.7 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు పోలీసులు. ఇక ఈ కేసు విచారణ సమయంలో ఆమె నివాసంలో ఈడీ అధికారులు సోదాలు చేసి రూ.34.12 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేశారు.

## పింక్ డ్రెస్ లో మహానటి లుక్స్ అదుర్స్!

'మహానటి' కీర్తి సురేష్ సోషల్ మీడియాలో మరో అందమైన ఫొటో షూట్ తో నెటిజన్లను ఆకట్టుకుంటోంది. 'ఉప్పు కప్పరంబు' కీర్తి ఫొటో షూట్ నెట్టింట వైరల్ అవుతోంది. నటి కీర్తి సురేష్ బిగ్ స్క్రీన్ తో పాటు ఓటీటీలోనూ హవా చూపిస్తోంది. ఇటీవలే కీర్తి నటించిన 'ఉప్పు కప్పరంబు' సిరీస్ ఓటీటీలో విడుదలై సూపర్ హిట్ రెస్పాన్స్ సొంతం చేసుకుంటోంది.ఈ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా కీర్తి బ్యూటిఫుల్ ఫొటో షూట్ షేర్ చేసింది. తన దుప్పట్టా పై 'సర్పంచ్ స్వాగ్' అనే డిజైన్ తో మూవీని ప్రమోట్ చేస్తోంది. 'ఉప్పు కప్పరంబు' సిరీస్ లో కీర్తి సర్పంచ్ పాత్రలో నటించింది. మల్టీ కలర్ స్కర్ట్, కోల్డ్ షోల్డర్ బ్లౌజ్ లో మ్యాచిజ్ జ్యూవెలరీ నుదుటిపై బిందీతో అందంగా ముస్తాబైంది కీర్తి. ప్రస్తుతం కీర్తి తమిళ్లో రివాల్వర్ రీటా, కన్నివేడి సినిమాలు చేస్తోంది. ఈ చిత్రాలు షూటింగ్ దశలో ఉన్నాయి. పెళ్లి తర్వాత కూడా కీర్తి తన సినీ కెరీర్ ని కొనసాగిస్తూ సక్సెస్ ఫుల్ గా ముందుకెళ్తోంది. కీర్తి గతేడాది డిసెంబర్ లో తన చిన్ననాటి ఫ్రెండ్ ఆంటోనీ ని వివాహం చేసుకుంది. తెలుగు, తమిళ్ తో పాటు హిందీలోనూ సత్తా చాటేందుకు ప్రయత్నిస్తుంది ఈ ముద్దుగుమ్మ. రీసెంట్ గా 'బేబీ జాన్ 'సినిమాతో హిందీలో అరంగేట్రం చేసింది. కానీ ఈ సినిమా ఊహించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. తెలుగులో నేను లోకల్, నేను శైలజ, మహానటి, దసరా వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకుంది కీర్తి. 'మహానటి 'కీర్తి నటనకు నేషనల్ అవార్డు వరించింది.

# వెడ్మ ఫౌండేషన్‌పై అసత్యపు ప్రచారం



- నిందలు వేసే వారు తమ పద్ధతి మార్చుకోవాలి..
- మైక్రో ఫైనాన్స్‌కు వెడ్మ ఫౌండేషన్‌కు సంబంధం లేదు
- రాజకీయ లబ్ధి కోసమే కొంత మంది సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్నారు..
- అనవసర నిందలు మోపితే సహించేది లేదు
- వెడ్మ ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే ఖానాపూర్ స్థానికంగా లేనందున ఈ అంశం పై ఈ నెల 20న వివరణ ఇవ్వనున్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్..
- వెడ్మ ఫౌండేషన్ డైరెక్టర్ మెస్రం నగేష్
- సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు

**ఉట్నూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

డిజిటల్ మైక్రోఫైనాన్స్ వ్యహారంలో అనవసరంగా కొందరు పని గట్టుకొని వెడ్మ ఫౌండేషన్ ను బదనాం చేసే ప్రయత్నం చేస్తున్నారనివెడ్మ ఫౌండేషన్ డైరెక్టర్ మెస్రం నగేష్ అన్నారు. మైక్రోఫైనాన్స్ చైర్మన్ కృష్ణ కు, వెడ్మ ఫౌండేషన్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు.అనవసరంగా వెడ్మ ఫౌండేషన్ పేరును అప్రతిష్ట పాలు చేసేందుకు సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేసే వారు క్రిమినల్ కేసులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు..మైక్రోఫైనాన్స్ చైర్మన్ కృష్ణతో మిత్రుత్వం ఉన్న మాత్రాన ఆయన చేసే చట్ట వ్యతిరేక పనులకు ఎలాంటి మద్దతు ఉండదన్నారు.తప్పు చేసిన వారికి శిక్ష తప్పదన్నారు.మైక్రోఫైనాన్స్ చైర్మన్ కృష్ణను గత నాలుగు నెలల క్రితమే ఎమ్మెల్యే పక్కన పెట్టారు. ఆయన్ను క్యాంప్ ఆఫీస్ వద్దకు రావద్దని హెచ్చరించారు. నాలుగు నెలల నుంచి అయనకు ఎమ్మెల్యే కు ఎలాంటి సంబంధాలు లేవన్నారు. డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కార్యాలయం ప్రారంభోత్స వానికి బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు వెళ్లి కారక్రమాలో పాల్గొన్నరూ కానీ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఆ కార్యక్రమానికి వెళ్లలేదన్నారు. కృష్ణ వ్యవహార శైలిలో వచ్చిన మార్పును గమనించి అతన్ని పక్కనపెట్టారన్నారు ఫైనాన్స్ కార్యాలయం ప్రారంబానికి ఎందుకు వెళ్లారో బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. వెడ్మ ఫౌండేషన్ కేవలం సామాజిక కార్యక్రమాలు చేయడం, పేదలకు అండగా నిలువడం చూసి ఓర్వలేకనే కొందరు పని గట్టుకొని మైక్రోఫైనాన్స్‌తో సంబంధాలు అంట గట్టడం మానుకోవాలన్నారు. వెడ్మ ఫౌండేషన్ చైర్మన్, ఖానాపూర్ ఎమ్మెల్యే స్థానికంగా లేనందున ఈ అంశం పై ఈ నెల 20న ఆయన వివరణ ఇస్తారని వెడ్మ ఫౌండేషన్ డైరెక్టర్ మెస్రం నగేష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సరిహద్దు గ్రామాలను

# తెలంగాణలో కొనసాగించాలి



- సరిహద్దు గ్రామాలు తెలంగాణవే
- ఆ గ్రామాలు మావే అంటూ మహా సీఎం వ్యాఖ్య
- మేము తెలంగాణలోనే ఉంటాం
- ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం..

**ఆసిఫాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ- మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలను తెలంగాణలోనే కొనసాగించాలని ఆయా గ్రామాల ప్రజలు గురువారం కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. కెరమెరి మండలంలోని అంతాపూర్, ఇంద్రా నగర్, పద్మావతి, నారాయణగూడ, పరందోళి (మహారాజ్‌గూడ) గ్రామాల్లో 50 సంవత్సరా లుగా నివసిస్తున్నామని చెప్పారు. తమ గ్రామాల సరిహద్దు సమస్య వివాదం ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉందన్నారు. తాము తెలంగాణ రాష్ట్రం నుంచి అటవీ హక్కు పత్రాలు, రేషన్ కార్డులు, ఓటరు కార్డులు, కులధ్రువీకరణ పత్రాలు పొంది ఉన్నామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఆర్సీ జిల్లా అధ్యక్షుడు రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**సరిహద్దు గ్రామాలు తెలంగాణవే...**

కెరమెరి మండలంలోని పరందోళి, మొక్దంగూడ, అంతాపూర్, బోలాపటార్, ఎస్సాపూర్, నారాయణ్‌గూడతో పాటు సరిహద్దు గ్రామాలన్నీ తెలంగాణ ప్రాంతానివే అని మాజీ ఎంపీపీ అబ్దుల్ కలాం అన్నారు. మండల కేంద్రంలోని గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మహారాష్ట్ర సీఎం దేవేంద్రఫడ్నవీస్ బుధవారం ముంబయిలో మాట్లాడుతూ ఏకపక్షంగా పరందోళితో పాటు సరిహద్దు గ్రామాలన్నింటినీ మహారాష్ట్రలో కలుపుకుంటామని అనడం సరికాదన్నారు. 1956లో భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడినప్పుడు అవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినవని తెలిపారు. రాష్ట్రాల సరిహద్దుపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి అలా అనడం సరికాదని చెప్పారు. పరందోళి, అంతాపూర్ అటవీ విస్తీర్ణం అంతా తెలంగాణ ప్రాంతానికి చెందుతుందని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా మాత్రమే గ్రామాలు విలీనం చేసుకోవాల కోరారు. వివాదస్పద వ్యాఖ్యలు సరికాదని తెలిపారు. నాయకులు మోతిరాం, యూనుస్ పాల్గొన్నారు.



# అపూర్వ సమ్మేళనం

**లక్షెట్టిపేట, జూలై 17 (ప్రభాత సమాచారం)**

దొడపల్లి జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో గురువారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 10వ తరగతి 1985-1986 చదివిన విద్యార్థులు సుమారు నలభై సంవత్సరాల తరువాత కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. మండలంలోని దొడపల్లి జెడ్పిఎస్ఎస్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఆత్మీయ సమ్మెలనంలో పాల్గొన్న విద్యార్థులు మాట్లాడుతూ... ఎక్కడెక్కడినుంచో వచ్చి ఈ స్కూల్లో చదివి ఎవరి పనుల్లో వారు స్థిరపడి నలభై సంవత్సరాల తర్వాత కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటు గడపడం ఆనందంగా ఉందని అన్నారు. ఉపాద్యాయులను ఒక్కొకరిని వేదికపై ఆహ్వానించి శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు పాండు రంగారావు, సూర్యకుమారి, లచ్చన్న, లక్ష్మీ రాజాం, గురువయ్య, రాజలింగం, సత్తయ్య విద్యార్థులలో జె పౌల్, ఎం పెద్దయ్య, ఎం.మల్లయ్యలు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ‘ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కష్టపడాలి’

**ఆదిలాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళిక ప్రకారం సంసిద్ధం కావాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఐ. ఐ. టీ అడ్వాన్సు పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన పోలిసుల పిల్లలను ఎస్పీ అభినందించారు. ఐఐటీ అడ్వాన్స్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చౌహన్ కార్తీక్, రాథోడ్ లావణ్య, రాథోడ్ గోవర్ధన్‌లను సత్కరించి ఒక్కొక్కరికి పది వేల రూపాయలను బహుమతిగా అందచేసి ప్రోత్సహించారు.



# నెరవేరనున్న సొనాల మండల ప్రజల కల

## పలు రహదారులకు నిధుల విడుదలపై ఎమ్మెల్యే హర్షం..

**బోథ్, జూలై 17 (ప్రభాత సమాచారం)**



గత కొన్ని సంవత్సరాలుగా సొనాల రోడ్డు ఇచ్చోడ వైపు వెళ్ళే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారిన విషయం అందరికి తెలిసిందే. ప్రమాదాలు జరుగుతున్నా, నడవడానికి వీలు లేనంత పరిస్థితి ఏర్పడినా, మారుమూల ప్రాంతమైన మన గ్రామాన్ని పట్టించుకునే నాథుడే లేడు అనుకునే తరుణంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కృషితో, మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ చొరవతో సొనాల రోడ్డుకు 1.80 కోట్లు మంజూరు చేస్తూ రోడ్లు భవనాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకటరెడ్డి త్వరలోనే టెండర్లకు పిలిచి, తొందరలోనే పనులు ప్రారంభించేలా చూస్తానన్నారని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తెలిపారు. కాగా రోడ్డు మంజూరుకు కృషి చేసిన మంత్రి వెంకట్ రెడ్డి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ లకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా బోథ్ మండలం నుండి సారంగాపూర్ మండలం అడెల్లి పోచమ్మ దేవస్థానానికి వెళ్లే రహదారికి 2 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు రోడ్లు భవనాల మంత్రిత్వ శాఖ నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. మరో వారంలో టెండర్లను పిలిచి రోడ్డు పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొన్ని దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న అడెల్లీ ఘాట్ రోడ్డు పనులకు ఇన్నాళ్ళకి మోక్షం లభించిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అలాగే రోడ్డు పనులను కూడా నాణ్యతగా చేపట్టాలని కోరుతున్నారు.

## కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు

# సంస్మరణ సభ కరపత్రాలు ఆవిష్కరణ

**జైనూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

భారత విప్లవద్యమ రథసారథులు కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమేల నాగిరెడ్డి గార్ల సంస్మరణ సభ కరపత్రాలను గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు కూటికె శంకర్ సిడం దార్మలు జైనూర్ మండలంలోని అవిష్కరించారు. ఈ సందర్భంగా ఈనెల 27న ఉట్నూరు మండలంలోని హెచ్ కే జి ఎన్ మినీ ఫంక్షన్ హాల్ లో ఈ సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కామ్రేడ్ దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి గార్లు ఈ నెల జూలై మాసంలోనే అమరులైనారు. ఈ ఇద్దరు నాయకులు తమ రాజకీయ జీవితాన్ని విద్యార్థి దశ నుండి ప్రారంభించారని నాలుగు దశాబ్దాలుగా బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం అనేక పోరాటాలు నిర్బంధాలను ఎదుర్కొంటూ తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో ముందు వరుసలో ఉండి భూమి భుక్తి విముక్తి కోసం పోరాటాలు చేశారన్నారు. ఈ సభకు కార్మికులు కర్షకులు మేధావులు విప్లవ అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం నాయకులు గేడం జంగు. మేస్రామ్ జంగు లు రైతుతులు పాల్గొన్నారు.



# చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్



నిర్మల్, జూలై 17 (ప్రభాత సమాచారం)
షట్టర్ లిఫ్టింగ్ చేస్తూ చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసినట్లు ఎస్పీ జానకీ షర్మిల తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రధాన పోలీస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. మహారాష్ట్రలోని ఉమ్రికి చెందిన రాజుసింగ్ మోహన్ సింగ్, సేవక్ సింగ్ రఘుబీర్సింగ్, సుర్జిప్ సింగ్ ముగ్గురు బంధు వులు. నిర్మల్ జిల్లాలో కూలీ పనులు చేసేవారు. జల్సాలకు అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించుకున్నారు. ఈ నెల 12న రాత్రి బైక్‌పై లక్ష్మణచాంద మండలంలోని కనకాపూర్ చేరుకుని పెట్రోల్ బంక్ సమీపం లోని ఇంటి ముందున్న బైక్‌ను దొంగలించారు. అనంతరం ఓ గోల్డ్ షాప్‌లో చొరబడి బంగారం, వెండి ఆభరణాలు అపహరించారు. అదే రాత్రి ఉమ్రికి వెళ్తూ మార్గమధ్యలో కుంటాల మండలం కల్లూరు బస్టాండ్ సమీపంలో రెండు దుకాణాల తాళాలు పగుల గొట్టి రూ.2,500ల నగదు అపహరించారు. గురువారం నిర్మల్‌లో బంగారం విక్రయించడానికి వచ్చారన్న పక్కా సమాచారంతో పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. 2.7 కిలోల వెండి, 17 గ్రాముల బంగారం, రూ. 2,500 నగదు, రెండు బైకులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు వెండి ఆభరణాలను 'నిర్మల్ పోలీస్' అని అందంగా అలంకరించి తప్పించుకోలేకన్నారు.కేసును ఛేదించడంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సైలు శ్రీనివాస్, అశోక్, పీసీఆర్ ఎస్సై ప్రదీప్ కుమార్, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.



## సఖి సేవలపై ఎస్పీ సమీక్ష

ఆదిలాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)
ఆపతాలంలో ఉన్న అతివలకు అండగా ఉండాలని సఖీ కేంద్రం సిబ్బందికి ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. గురువారం స్థానిక కలెక్టర్ చౌరస్తాలోని సఖి కేంద్రాన్ని ఎస్పీ, ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్‌తో కలిసి సందర్శించారు. సఖీ కేంద్రం ద్వారా మహిళలకు అందుతున్న సేవలపై సమీక్షించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ సఖీ కేంద్రం ద్వారా కుటుంబ కలహాలతో ఉన్న మహిళలు, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ సేవలు అందుతాయని, కౌన్సెలింగ్ ద్వారా పరిష్కారం కానీ సందర్భాలలో పోలీసుల సహాయం, న్యాయ సహాయంతో న్యాయం చేకూర్చే సేవలు లభిస్తాయని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో డయల్ 100 సేవలు లేదా సఖీ కేంద్రాన్ని 181 నంబర్‌పై సంప్రదించాలని సూచించారు. సఖీ కేంద్ర ఇన్‌చార్జి నిర్వాహకులు లావణ్య, లీగల్ కౌన్సెలర్ సంఘమిత్ర, వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్, సఖీ సిబ్బంది అక్షయ్, నాగమణి ఉన్నారు.

## ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా కష్టపడి చదవాలి



ఆదిలాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)
విద్యార్థి దశ నుండే ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళిక ప్రకారం సంసిద్ధం కావాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఐఐటీ అడ్వాన్స్ పరీక్షల్లో ఆల్‌ఇండియా ర్యాంకులు సాధించిన పోలీసుల పిల్లలను ఎస్పీ అభినందించారు. ఐఐటీ అడ్వాన్స్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన చౌహాన్ కార్తీక్, రాథోడ్ లావణ్య, రాథోడ్ గోవర్ధన్‌లను సత్కరించి ఒక్కొక్కరికి పది వేల రూపాయలను బహుమతిగా అందజేసి ప్రోత్సహించారు.

## పారిశుధ్య కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలి

నెన్నెల, జూలై 17 (ప్రభాత సమాచారం)
గ్రామాలను స్వచ్ఛంగా ఉంచేందుకు పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఆయన మండలంలోని ఘన్‌పూర్, గొల్లపల్లి, మైలారం గ్రామాలను గురువారం సందర్శించి పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లా డుతూ పరిసరాల పరిశుభ్రత లోపిస్తే సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంద న్నారు. మురికి కాలువలు, రోడ్లను ఎప్పటిక ప్పుడు శుభ్రం చేయాలన్నారు. రోడ్ల పక్కన పి చ్చిమొక్కలు, చెత్త లేకుండా జాగ్రత్త పడాల న్నారు. పల్లెల్లోని ప్లాస్టిక్ వ్యర్థాలు, తడి, పొడి చెత్త వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తీసుకెళ్లి తడి చెత్తను సేంద్రీయ ఎరువుగా మార్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను రిసైక్లింగ్ యూనిట్‌కు తర లించాలన్నారు. జీపీ కార్యాలయాల్లో రికార్డు లు పరిశీలించి, నిధుల వ్యయం గూర్చి వాకా బు చేశారు. రికార్డులు ఎప్పటి కప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. హెల్త్‌సబ్ సెంటర్‌ను సందర్శిం చి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉం డాలని సిబ్బందికి సూచించారు. ప్రాథమిక పా ఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించాలి



ఆదిలాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)
జిల్లా స్విమ్మర్లు రాష్ట్రస్థాయి పోటీల్లోనూ రాణించాలని డీవైఎస్వో శ్రీనివాస్, జిల్లా గిరిజ న క్రీడల అధికారి పార్థసారథి సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గురువారం నిర్వహించిన ఇంటర్ డిస్ట్రిక్ట్ స్విమ్మింగ్ ఎంపిక పోటీలను వారు ప్రారంభించారు. అనంత రం వారు మాట్లాడుతూ.. క్రీడాకారులు గెలుపోట ములను సమానంగా స్వీకరించాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీలకు గ్రూప్-1 విభాగంలో సీహెచ్ దీక్షిత్, పీ మణిక్రిష్, గాండేవార్ సాయి, బీ విశ్వజ్ఞ, గ్రూప్-2 విభాగంలో చరణ్ తేజ్, ఎస్.రితేశ్, ఎం.శ్ర వాన్యా, మనీశ్ రాథోడ్, గ్రూప్-3 విభాగంలో సాయి శివాంక్, జే ఆమోగ్ ఎంపికయ్యారు. జిల్లా స్విమ్మింగ్ ఆక్వాటిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహేందర్ జిత్ కుమార్, పూల్ నిర్వాహకుడు రాష్ట్ర పాల్, శిక్షకులు కృష్ణ, చందు తదితరులున్నారు.

## చెరువులో పడి బాలుడు మృతి

దిలావర్‌పూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)
దిలావర్‌పూర్ చెరువులో పడి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండల కేంద్రానికి చెందిన కొప్పుల అశ్విత్ (15) బుధ వారం సాయంత్రం ఆడుకోవడానికి ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. రాత్రయినా రాకపోవడంతో కుటుం సభ్యులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీలభించలేదు. గురువారం ఉదయం మండల కేంద్రం లోని కుడి చెరువులో మృతదేహం గమనించిన స్థానికులు పోలీసులకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కాలకృత్యాల కోసం వెళ్లి చెరువులో జారిపడి మృతి చెందినట్లు అశ్విత్ తల్లి కొప్పుల పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కడెం, జూలై 17 (ప్రభాత సమాచారం)
మండలంలోని కొండుకూర్‌లో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు మండ లంలోని నచ్చన్ఎల్లాపూర్ కు చెందిన జక్కుల శ్రీనివాస్ బైక్‌పై కడెం నుంచి నవాబ్ పేటకు వెళ్తుండగా మార్గమధ్యలో కొండుకూర్ వద్ద ట్రాక్టర్ను ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు 108కు సమాచారం ఇవ్వడంతో క్షతగాత్రుడిని ఖానాపూర్ ఆస్పత్రికి తరలించారు.

## ఆత్మహత్యకు కారణమైన ఆరుగురి అరెస్ట్

మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)
ఒకరి ఆత్మహత్యకు కారణమైన ఆరుగురిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై స్వరూప్ రాజ్ తెలిపారు. జన్నారం మండలం తిమ్మాపూర్‌కు చెందిన గుండ సునీత, భూమయ్య ఉపాధి నిమిత్తం హాజీపూర్‌లో నివాసం ఉంటున్నారు. ముల్కల్ల లోని సమీప బంధువులు సునీత తమను మోసం చేసిందని మానసికంగా వేధించి ఆత్మహత్య చేసుకునేలా ప్రేరేపించారు. భూమయ్య ఫిర్యాదు మేరకు రాజేశ్వరి, సుమన్, జయ కుమార్, దామెర సురేందర్, సుద్దాల మౌనిక, దండు వినోద్ కుమార్‌లు అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## గడ్డన్నవాగు ప్రాజెక్టులో పడి ఒకరి మృతి

ముథోల్, జూలై 17 (ప్రభాత సమాచారం)
పట్టణ శివారులోని గడ్డన్నవాగు ప్రాజెక్టులో పడి ఒకరు మృతి చెందినట్లు ఎస్సై నవనీత్ రెడ్డి తెలిపారు. మండలంలోని వానల్‌పాడ్‌కు చెందిన సిద్దివార్ రమణ (45) పట్టణంలోని కోర్వ గల్లిలో నివాసముంటున్నాడు. కుమారుడు రాజుతో కలిసి ఉదయం స్థానిక గడ్డన్నవాగు ప్రాజెక్టులో చేపల వేటకు వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని వెలికి తీయించి పోస్టుమార్టం నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు.

## గంగాదేవి బోనాల జాతర



మంచిర్యాల, జూలై 17 (ప్రభాత సమాచారం)
మంచిర్యాల పట్టణ సమీప గోదావరి నదీ తీరాన గంగాదేవి బోనాల జాతరను గురువారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మత్స్య లైసెన్స్ మార్కెటింగ్ సహకార సంఘాలు, వేములపల్లి, ఎల్‌ఐసీ కాలనీ, రాంనగర్ సహకార సంఘాలు, తెలంగాణ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని వేములపల్లి నుంచి మంచిర్యాల పట్టణ పురవీధుల మీదుగా ఊరేగింపుగా బోనాలతో మహిళలు వారి కుటుంబ సభ్యులతో వచ్చి గోదావరి నది ఒడ్డున మొక్కులు చెల్లించారు. వాగులు, వంకలు, చెరువులు నిండి గోదావరి ప్రవహించే విధంగా వర్షాలు కురువాలని వేడుకున్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి

ఆసిఫాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)
ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని అందించాలని గిరిజన సంక్షేమ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి సూచించారు. జిల్లా కేంద్రంలోని పోస్ట్ మ్యాట్రిక్ బాలికల వసతి గృహంలో గురువారం ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న వంట మనుషులకు ఒక్క రోజు వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వసతిగృహ పరిసరాలలో శుభ్రతతో వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ, విద్యార్థులకు నిర్ణత సమయంలో భోజనం అందించాలన్నారు. టమాటాలు, ఆలుగడ్డలు త్వరగా చెడిపోయే ఆహార పదార్థాల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. వర్షకాలం అంటూ వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పీఏం ఆర్‌సీఏసీఎంవో పూర్ణా ఉద్ధవ్, ఏటీడీవోలు చిరంజీవి, శ్రీనివాస్, జీసీడీవో శకుంతల, స్థానిక ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జంగు, వార్డెన్ సాయి, అలీ, అశోక్, ఆరోగ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆపద సమయంలో ఆపద్బాంధవులు పోలీసులు





ఆదిలాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)
ఆపద సమయంలో పోలీసులు ఆపద్బాంధవులుగా వ్యవహరిస్తారని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. గురువారం జిల్లా కేంద్రం లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ 'డయల్ 100'లోని పెట్రో కార్, బ్లూకోల్ట్స్ సిబ్బందికి సీపీఆర్, అత్యవ సర సమయంలో స్పందించేందుకు శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. విద్యుత్ షాక్, పాముకాటు, అగ్నిప్రమాదం, రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు చేయాల్సిన ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో వైద్యులను పిలిచి ప్రథమ చికిత్స అందేలా చూడాలని ఎస్పీ సూచించారు. ఉట్నూర్ ఏఎస్పీ కాజల్సింగ్, ఏఆర్ డీఎస్పీ ఇం ద్రవర్ధన్, ట్రాఫిక్ సీఐ ప్రణయన్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ మురళి పాల్గొన్నారు.

# మహారాష్ట్రలోని సేవగ్రామ్ ఆశ్రమంలో ఎమ్మెల్యే శ్రమదానం





**ఉట్నూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్ర వర్ధలోని మహా త్మాగాంధీ సేవగ్రామ్ ఆశ్రమంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసన సభ్యుడు వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. నాలుగు రోజుల క్యాంపులో భా గంగా గురు వారం శ్రమంలోని గోశాలలో శ్రమదానం చేశారు. ఎమ్మెల్యే స్వయంగా పశువుల పేడను ఎత్తు తూ గోశాల పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం మధ్యాహ్నం భోజ న సమ యంలో పర్యాటకులకు ఎమ్మెల్యే భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రా మానికి సేవాగ్రాం ఆశ్రమం ఊపిరి పోసిందన్నారు. బాపూజీ దేశానికి అందించి న సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ అహింసా మార్గాన్ని అనుసరిస్తూ, బాపు చూపిన బాటలో నడవాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే వెంట తెలంగాణ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంక్షరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపల్లి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

**■ మహారాష్ట్ర వర్ధలోని మహాత్మాగాంధీ సేవగ్రామ్ ఆశ్రమంలోని గోశాలలో శ్రమదానం చేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**



# డిజిటల్ మైక్రోఫైనాన్స్‌కు ఎమ్మెల్యేకు ఎటువంటి సంబంధం లేదు

- రాజకీయ దురుద్దేశ్యంతో కొంత మంది ఎమ్మెల్యేపై అసత్య ప్రచారం చేస్తున్నారు
- సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఉట్నూర్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



**ఉట్నూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

డిజిటల్ మైక్రో ఫైనాన్స్ చైర్మన్ నిరుద్యోగులను మోసం చేసిన విషయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు ఎటువంటి సంబంధం లేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇక్బాల్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీసు స్టేషన్‌లో సామాజిక మాధ్య మాల్లో ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తులపై పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గారిని ఆ ప్రతిష్ట పాలు చేస్తూ... బిజెపి బీఆర్ఎస్ నాయకులు నేరేళ్ల రమేష్ గౌడ్, కమ్మల విజయ్ ధర్మ,సుద్దాల ప్రభాకర్, సందివేణీ పవన్‌లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మన జన్నారం గ్రూపులో ఎమ్మెల్యేను బద్నాం చేయడానికి పోస్టులు పోస్టులు పెడుతున్నారన్నారు. సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యేపై తప్పుడు ప్రచారం నిర్వహిస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

**ఖానాపూర్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

డిజిటల్ మైక్రో ఫైనాన్స్ చైర్మన్ నిరుద్యోగులను మోసం చేసిన విషయంలో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కు ఎటువంటి సంబంధం లేదని ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు గురువారం స్థానిక ఖానాపూర్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు సామాజిక మాధ్యమాల్లో ఎమ్మెల్యే పైన తప్పుడు ప్రచారం చేసిన వ్యక్తుల పైన పిర్యాదు చేశామని అన్నారు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను ఆ ప్రతిష్ట పాలు చేస్తూ బిజెపి బీఆర్ఎస్ నాయకులు టీ న్యూస్ దమేరా శ్రీనివాస్ సుద్దాల ప్రభాకర్, కరిపే రాజ్ కుమార్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రూపులో ఎమ్మెల్యేను బద్నాం చేయడానికి పోస్టులు పెడుతున్నారని సోషల్ మీడియా వేదికగా ద్వారా ఎమ్మెల్యే పైనతప్పుడు ప్రచారం నిర్వహిస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY




ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో పాల్గొన్న

# ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్

## సంసద్ టీవీ ఇంటర్వ్యూలో నార్నూర్ బ్లాక్ అభివృద్ధిని వివరించిన కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, జూలై 17 (ప్రభాత సమాచారం)**

ప్రధాన మంత్రి ప్రజా పరిపాలనలో అత్యుత్తమ అవార్డు 2024 - ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం (ఏబీపీ) కేటగిరీలో ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేకమైన గుర్తింపు లభించింది. ఈ సందర్భంగా ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లో ఈనెల 17,18 తేదీలలో జరుగుతున్న ప్రధాన మంత్రి అవార్డుల ద్వారా గుర్తింపు పొందిన ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం (సెషన్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం కేటగిరీలో అవార్డులు పొందిన ఇతర జిల్లాల కలెక్టర్ లు, అధికారులు పాల్గొని, తమ ఉత్తమ చర్యలను, విజయ రహస్యాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా నార్నూర్ బ్లాక్ అభివృద్ధి ప్రయాణాన్ని కలెక్టర్ రాజర్షి షా వివరించారు. బ్లాక్ అభివృద్ధిలో ఉపయోగించిన పాఠాలను, అనుభవాలను ఇతర జిల్లాల అధికారులతో పంచుకున్నారు. నార్నూర్ బ్లాక్‌లో ఆరోగ్యం, విద్య, పోషణ, వ్యవసాయం, ఉపాధి, మౌలిక వసతులు వంటి రంగాలలో ముఖ్య పని తీరు సూచికలులో సాధించిన గణనీయమైన పురోగతిని వివరించారు. ముఖ్యంగా లక్షిత వ్యూహాలు, డేటా ఆధారిత పరిపాలన, శాఖల సమన్వయం, ప్రజాకేంద్రిత విధానాలు వంటి అంశాల ద్వారా నార్నూర్ బ్లాక్ లో సామాజిక-ఆర్థిక సూచికల్లో సాధించిన పురోగతిని హైలైట్ చేశామన్నారు. అదేవిధంగా ప్రధాన మంత్రి అవార్డ్స్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో భాగంగా సంసద్ టీవీ లో ప్రసారమయ్యే ప్రతిష్ఠాత్మకమైన 'అభినవ పహల్ 3.0' సిరీస్ ప్రోగ్రాంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు.

